# భారతీయ జనతా పార్టీ

జాతీయ మండలి సమావేశం

మార్చి 2-3, 2013

టల్కటోరా స్టేడియం, క్రొత్త ఢిల్లీ

## అధ్యక్షోపన్యాసం

మిత్రులారా, జాతీయ అధ్యక్షుని బాధ్యత మరలా స్వీకరించిన తరువాత దేశ నలుమూలల నుండి వచ్చిన కార్యకర్తలను మొట్టమొదటి సారిగా నేను కలుస్తున్నాను. ఇది ఆహ్లాదకరమైన సమ్మేళనం, కానీ ఇది బాధ్యతను గుర్తు చేస్తున్నది. ఇది ఆహ్లాదకరమైనది, ఎందుకంటే అందరు కార్యకర్తలను ఒక చోట కలవడం ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఇది బాధ్యతను కూడా గుర్తుచేస్తున్నది, ఎందుకంటే ఇటువంటి సందర్భాల్లో కార్యకర్తల్లో, దేశ ప్రజల్లో పెరిగే ఆశలు నా ముందున్న సవాళ్ళను గుర్తుచేస్తాయి.

మిత్రులారా, ఈ జాతీయ మండలి సమావేశం సమయం రెండు చారిత్రాత్మక సందర్భాలకు దగ్గరైనది. ఒకటి, తీర్థరాజ ప్రయాగ లోని మహాకుంభ్ జరుగుతున్నది, రెండవది, మొత్తం దేశం స్వామీ వివేకానంద యెక్క 150వ జయంత్యోత్సవాన్ని జరుపుకొంటున్నది. మహాకుంభ్ ప్రపంచంలోనే అతి పెద్ద సంఘటనే కాకుండా, అది మానవాళి చరిత్రలోనే విశిష్టత సంతరించుకొన్నది. దీని గొప్పతనం, అది నిరంతరంగా కొనసాగడం భారత జాతీయ జీవన శక్తికి ప్రతీకగా నిలుస్తున్నది. స్వామీ వివేకానంద ఒక యువక సన్యాసిగా 1892లో 29 ఏండ్ల వయసులో భారత ధర్మాన్ని, వేదాంతాన్ని అమెరికాలో ప్రవచించడం మొత్తం దేశానికి క్రొత్త ఉత్తేజాన్ని, బలాన్ని చేకూర్చింది. దాని మూలంగా భారత చరిత్ర క్రొత్త మలుపు తీసుకొనిందని పండిత జవజర్లాల్ నెహ్రూ తన పుస్తకం డిస్కవరీ అఫ్ ఇండియా లో ఇలా వ్రాసారు (పేజీ 337): **వివేకానంద నిరాశాజనులకు, అణగారిన భారత వాసుల ఆలోచనకు మందులా పనిచేసి, వారికి గతంలో స్వశక్తిని ఇచ్చి, సమాజ పునాదులను బలోపేతం చేసారు.**

ప్రపంచీకరణ యుగంలో ఈనాటి యువకులు భారత దేశం క్రొత్త ఎత్తులకు ఎదగాలని కోరుతున్నారు. ఒక యువక సన్యాసిగా స్వామీ వివేకానంద 19వ శతాబ్దంలో భారత దేశానికి **ప్రపంచ గుర్తింపును** కల్పించారని

నేను భావిస్తున్నాను. దాని ఆధారంగా ప్రపంచీకరణను అర్థం చేసుకొన్న మొదటి యువకుడు స్వామీ వివేకానంద అనీ, ఆయన ఆలోచనలను ఆ ధోరణిలో ప్రవేశపెట్టారనీ మనము చెప్పవచ్చు. **ఆ విధంగా స్వామీ వివేకానంద ఆధునిక భారతం యెక్క మొదటి ప్రాపంచిక యువకుడు.** అందువలన యువక శక్తితో కూడిన ఈ సందర్భం ఆధ్యాత్మిక, జాతీయ గౌరవానికి, అంటే దేనినయితే బీజేపి రాజకీయ తత్వంగాను, సిద్ధాంత మూలంగానూ అనుసరిస్తున్నదో, డానికి మూలంగా వ్యవహరిస్తున్నది.

కానీ దానిలో కొన్ని బాధాకరమైన సంఘటనలు కూడా చోటు చేసుకొన్నాయి. మౌని అమావాస్య దినాన మహాకుంబ్ లో చాలామంది ప్రాణాలను కోల్పోయారు, కొన్ని రోజుల క్రితమే హైదరాబాదులో అభంశుభం ఎరుగని వారు బాంబు దాడులకు బలయ్యారు. బీజేపి తరపున ప్రయాగలోను, హైదరాబాదులోను ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా సంతాపం తెలుపుతున్నాను.

మిత్రులారా, గత క్రొద్ది మాసాలలో మనకి అందిన శుభవార్తల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ముఖ్యమైనది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను 1995 నాటి నుండి నిరంతరంగా గెలుస్తున్నప్పటికీ, ఇప్పటి గెలుపు చారిత్రాత్మకమైనది, ఎందుకంటే ఇది గోప్ప ప్రజాదరణ పొందిన ముఖ్య మంత్రి శ్రీ నరేంద్ర మోడికి వరుసగా దక్కిన మూడవ విజయం.

గుజరాత్ నరేంద్ర మోడి యెక్క నాయకత్వం క్రింద ఎక్కువకాలం పరిపాలించే అవకాశం ఇస్తే బీజేపికి ఇతర పార్టీల ప్రభుత్వాలకీ మధ్య ఉన్న వ్యత్యాసం ఎలాఉంటుంది అన్న విషయాన్ని ఎత్తి చూపుతున్నది. నరేంద్ర మోడి గారికి తన మూడవ విజయం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

మిత్రులారా, మనము దేశంలోని ప్రధాన ప్రతిపక్షం యెక్క కార్యకర్తలము. దేశం ముందు పెద్ద సవాళ్ళు ఉన్నాయి. దేశ ప్రజలు ఈ సమస్యల పరిష్కారానికి మనవైపు చూస్తున్నారు.

దేశంలో సామాన్యుడు ఎన్నో భారాలతో సతమతమవుతున్నాడు. అతని దైనిక జీవనం ఇబ్బందుల్లో ఉన్నది. దేశంలో అంతరంగికంగాను, సరిహద్దుల్లోనూ చాలా సవాళ్ళు ఉన్నాయి. **దేశం, నిరాశా నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతూ, కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వంపై కోపంగా ఉన్నది. అది ఒక ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నది.**

ఇప్పటి పరిస్థితుల్లో యు.పి.ఎ. కి ప్రత్యామ్నాయం బీజేపి నాయకత్వం లోని ఎన్.డి.ఎ. సమయం అనుకూలంగానే ఉన్నది, కానీ మనము సరైన విధంగా మసలుకోవాలని ఎదురు చూస్తున్నారు.

మాన్యులైన అటల్ గారు చైతన్యంగాలేని ఈ సందర్భంలో, గౌరవనీయులైన అద్వాని గారి గురుత్వంలో, కార్యకర్తల కృషితో, ప్రజాదరణ పొందిన, సామర్థ్యంగల నాయకులు నిర్ణయించిన వ్యూహంతో, మనము విజయాన్ని సాధిస్తాము. దానిలో నాకు ఎటువంటి సందేహమూ లేదు.

## దేశంలో ఇప్పటి పరిస్థితులు

మిత్రులారా, దేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి, దానిలో ఎన్నో అంశాలు ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ దుర్నిర్వహణ, పెరుగుతున్న ధరలు, అవినీతి, అసమర్థమైన పాలన, విధానాలలో దిక్కుతోచనితనం, దౌత్య వ్యవహారాల్లో విఫలత, అంతరంగిక, వెలుపలి రక్షణలలో వెలితి లాంటి విషయాలను గమనిస్తే అధోగతి బయటపడుతుంది.

## రక్షణకు బెదిరింపులు

గత నెల 22వ తేదీ నాడు హైదరాబాదులో బాంబు పేలుళ్లు సంభవించాయి, దానిలో 16 మంది మరణించగా, 100 మందికిపైగా తీవ్ర, లేక పాక్షిక గాయాలకు లోనయ్యారు. అయితే ఇది దేశంలో మొదటి ఉగ్రవాద చర్య కాదు. ఈ రోజు తీవ్రవాదుల గురిలోలేని పట్టణం లేదు.

యు.పి.ఎ. పాలనలో ఈ దేశంలో ఒకదాని తరువాత ఒకటి పలు ఉగ్రవాద సంఘటనలు జరిగాయి, కానీ ముంబై ఉగ్రవాద దాడిలో ప్రత్యక్షంగా పట్టుబడిన కసబ్ ని తప్ప, ఇతర సంఘటనలకు సంబంధించిన ఏ ఉగ్రవాదినీ ఇంతవరకు శిక్షించ లేదు.

ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ 2008 ముంబై ఉగ్రవాదిదాడుల విషయంలో ఈజిప్టు లోని షరం□ఎల్□షేక్ పట్టణంలో మాట్లాడుతూ ఉగ్రవాద చర్యలపట్ల సహించేది ఏ మాత్రంలేదు అనే పట్టును విడవడం ద్వారా యు.పి.ఎ. ప్రభుత్వం ఉగ్రవాదులతో భారత దేశం చేస్తున్న పోరాటానికి గండి కొట్టింది. షరం□ ఎల్□షేక్ పట్టణంలో యు.పి.ఎ. ప్రభుత్వం పాకిస్తాన్ ముందు వంగి, భారత దేశం లాగానే పాకిస్తాను కూడా ఉగ్రవాద చర్యల బాధితులని ఒప్పుకోన్నది.

పాకిస్తాను నుండి ఎటువంటి స్పందనా లేకుండానే, ఏకపక్షంగా యు.పి.ఎ. పాలనలోని భారత దేశం స్నేహ సంబంధాలను కోరడం భారత దేశ పరపతిని ఒక సుతిమెత్తటి దేశానికి దించేసింది. ఎప్పటివరకైతే

ప్రభుత్వం ఉగ్రవాదుల పట్ల ఖటినమైన వైఖరిని అవలంబించదో, అప్పటివరకు ఉగ్రవాదులు ఉత్తేజంపొంది, పట్టణాలను, రైళ్ళను, బస్సులను, ఇతర ప్రముఖ సంస్థలను వారి చర్యలకు గురిగా పెట్టుకొంటారు.

ఉగ్రవాదం మానవాళిపై చేసే ఒక అరాచక చర్య. ఉగ్రవాదాన్ని సిద్ధాంతపరంగా గానీ, మతపరంగా గానీ, లేక ఒక వ్యవస్థకి అనుగుణంగాగానీ, అనుమతించరానిది. అది ఏ విధమైన మద్దతుకు కూడా అర్హము కాదు.

కేంద్ర ప్రభుత్వం యొక్క హెూం శాఖా మంత్రి శ్రీ సుశీల్ కుమార్ షిండే చెప్పినది ఏదీ ఆలోచనా రహితం కాదు. ఉగ్రవాదానికి మత రంగులు పూచి కాంగ్రెస్ పార్టీ కావాలని ఓటు బ్యాంకు రాజకీయాలలో పాల్గొంటున్నది. పార్లమెంటు సమావేశాన్ని కాపాడడం కోసం హెూం మంత్రి క్షమాపణ చెప్పినప్పటికీ, అది కాంగ్రెస్ రాజకీయాలలో భాగమే. అది బాట్లా హౌస్ ఎదురుకాల్పుల విషయం కానివ్వండి, లేక 26/11 సంఘటనలో ఆర్.ఎస్.ఎస్. పాత్ర ఉన్నాదంటూ ఒక పుస్తకాన్ని విడుదల చేయడంలో కానివ్వండి, **కాంగ్రెస్ నాయకులు దేశ అవసరాలను గాలికి వదిలి ఎల్లప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉగ్రవాద చర్యల్లో నిందితుడి ఉత్తర ప్రదేశ్లోని అజాంగర్ లోని గ్రామాన్ని సందర్శించి అతని ఇంట్లో కన్నీరు కార్చడంతో అది ఇంకా అధమ పరిస్తితికి చేరింది, కానీ ఇండియా సరిహద్దులో పాకిస్తాన్ సైన్యాలు ఇద్దరు సైనికుల శిరస్ఛేధం చేసినపుడు అటువంటి అమర వీరుల కుటుంబాలను సందర్శించడానికి వారికి సమయం దొరకలేదు.** నేను, సుష్మా గారు, నితిన్ గారు ఆ గ్రామానికి వెళ్లి, వారి బాధను చూసాము.

యు.పి.ఎ. ప్రభుత్వం హిందువుల ఉగ్రవాదం ను గురించి ప్రచారం చేసి ఉగ్రవాదులపై మన పోరాటాన్ని బలహీనం చేసింది. అదే యు.పి.ఎ. ప్రభుత్వం సంజోత ఎక్సప్రెస్ పేలుళ్లలో లష్కర్ పాత్రపై పూర్తీ నివేదికను సమర్పించింది, దాని ఆధారంగా యు.ఎస్. ఆ సంస్థపై పూర్తి ఆంక్షలు విధించింది. కానీ రాజకీయ కారణాల వలన యు.పి.ఎ. ప్రభుత్వం కొన్ని సత్యాలను ప్రక్కన పెట్టి అది కాషాయ ఉగ్రవాదులు చేసారని కట్టుకథను అల్లింది. **ఉగ్రవాదానికి మత రంగు పులమడానికి బీజేపి పూర్తిగా వ్యతిరేకం.**

యు.పి.ఎ. చేసిన ఈ తప్పిదానికి భారత దేశం ఎంతో వేల కట్టవలసి వచ్చింది, హెూం శాఖా మంత్రి ఆర్.ఎస్.ఎస్బీజేపి వారి శిభిరాలలో ఉగ్రవాద శిక్షణను ఇస్తున్నారనడాన్ని ఆసరాగా తీసుకొని లష్కర్ యొక్క అధినేత హఫీజ్ సయీద్ ఉత్తేజం పొంది, భారత దేశాన్ని ఉగ్రవాద దేశంగా ప్రకటించాలనే వాదనతో పాకిస్తాను మొత్తం ప్రాచారం చేస్తున్నాడు. యు.పి.ఎ. యొక్క ఓటు బ్యాంకు రాజకీయాల ఫలితంగా ప్రభుత్వమే పాకిస్తానుకి భారత్ పై ఆరోపణలు చేసేందుకు అవకాశం కల్పించింది.

సిద్ధాంత పరంగాను, హృదయపూర్వకంగాను కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంగా లేదు. బీజేపి మాత్రమే ఉగ్రవాదంపై ఖచ్చితమైన యుద్ధాన్ని చేపట్టగలిగి ఉన్నది. అంతరంగిక రక్షణకు మరొక పెద్ద ముప్పు ఈశాన్య రాష్ట్రాలలో చట్టవ్యతిరేక చొరబాటుదారులు.

బంగ్లాదేశ్ నుండి వస్తున్న చట్టవ్యతిరేక చొరబాటుదారుల బృందాలు ఈశాన్య రాష్ట్రాలలో జనాభా లెక్కల్లో మార్పులకు కారణం అవడమే కాకుండా, అక్కడ ఉన్న ఆర్థిక, ప్రకృతి వనరులకోసం భారత పౌరులతో (వారిలో హిందువులు, ముస్లీములు కూడా ఉన్నారు) పోట్లాడుతున్నారు. ఐ.ఎమ్.డి.టి యాక్టు క్రింద తీర్పునిస్తూ సుప్రీం కోర్టు దానిని బయటనుండి వచ్చే దాడిగా అభివర్ణించింది. అందువలన, అటువంటి చొరబాటుదారులను గుర్తించి, వారిని ఒక నిశ్చిత సమయంలోగా వెనక్కి పంపాలి. ఈశాన్య రాష్ట్రాలలో ఒక జాతీయ జనాభా లెక్కల పట్టికను తయారు చేయాలి. ఈశాన్య రాష్ట్రాలు చాలా విదేశాలతో సరిహద్దులను పంచుకోవడంతో సరిహద్దు విషయాలను సరిగ్గా నిర్వహించడం కోసం సరైన విధానాన్ని తయారుచేయాలి.

అస్సాములో జరిగిన గొడవల వెలుగులో కూడా యు.పి.ఏ. ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకోలేదు. పశ్చిమ బెంగాల్ లోని 24 పరగణాల జిల్లాలో హింసాత్మక చర్యలు జరుగ్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో కూడా భారతీయులు, ఇతరుల మధ్య ఏదో ఒక విషయంపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయి. వీటిని యు.పి.ఏ. ప్రభుత్వం కనుక పరిగణనలోకి తీసుకొని చట్టవ్యతిరేక చొరబాటును అంతం చేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు మండడం ఖాయం.

బంగ్లాదేశీయులు చొరబడడం భారత రక్షణకు ఒక పెద్దసమస్య. **రక్షణ వ్యవస్థలో సంస్కరణలు అనే మంత్రుల సముదాయం (2001) తయారు చేసిన నివేదికలో** ఒకటిన్నర కోటి బంగ్లాదేశీయులు భారత దేశంలో ఉన్నట్టు పేర్కొన్నది. ఇప్పుడు, అంటే 12 ఏండ్ల తరువాత వారి లెక్క ఎంత ఉంటుంది అనేది అంచానా వేయండి. అస్సాంలో గత కొన్ని నెలలుగా జరిగిన హింస భారత అంతరంగిక భద్రతకు ఇది ఎన్ని సవాళ్ళను కలిగిస్తున్నదో తెలుస్తుంది. ఇప్పుడు బంగ్లాదేశీయులు అస్సాంలోనే కాక, త్రిపుర, మేఘాలయ, అరుణాచల ప్రదేశ్ లలో విస్తరిస్తున్నారు.

ఉగ్రవాదం లాగే నక్జలైట్ల బెడద కూడా భారత అంతరంగిక భద్రతకు భంగం కలిగిస్తున్నది. ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నక్జలైట్ల బెడదను దేశ అంతరంగిక భద్రతకు అతిపెద్ద భంగంగా ప్రకటించారు. అయినప్పటికీ నక్జలైట్ల ప్రభావం తగ్గడం లేదు, ప్రతి రోజు మన భద్రతా దళాలు నక్జలైట్ల హింసకు బలవుతూనే ఉన్నారు.

దాదాపు 250 జిల్లాలు, అంటే సగం దేశం నక్జలైట్ల బెడదను ఎదుర్కొంటున్నది. నక్జలైట్ల బెడదను ఎదుర్కోవడానికి యు.పి.ఎ ప్రభుత్వం గట్టి మనోబలాన్ని ప్రదర్శించాలి. యు.పి.ఎ. ప్రభుత్వం దాని **ఇంటేగ్రేటేడ్ యాక్షన్ ప్లాన్** క్రింద నక్జలైట్ల బెడద ఉన్న ప్రాంతాలనుండి 78 జిల్లాలను మాత్రమే చేర్చింది. ఈ ప్రణాళికను అన్నీ నక్జలైట్ల బెడద ఉన్న అన్నీ జిల్లాలలో త్వరితంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నది.
నక్జలైట్ల సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ఒక సమగ్ర విధానాన్ని తయారుచేయాలి, దాని ప్రకారం భద్రతా దళాలను వాడడమే కాకుండా, ఆర్థిక, సామాజిక, విద్యా వెనుకబాటుతనాన్ని పరిష్కరించాలి. అంతేగాక తీవ్రవాద, నక్జలైట్ల సిద్ధాంతాలకి మద్దతునిస్తున్న మేధావులను కూడా అదుపు చేయాల్సిన అవసరం ఉన్నది.

అంతరంగిక భద్రతకు భంగం కలిగిస్తున్న మరో విషయం ఉగ్రవాద సంస్థలకి వచ్చే ధనం మత్తుమందుల దొంగరవాణా ద్వారా వస్తున్నది. నేషనల్ క్రైం బ్యూరో 2011లో ప్రచురించిన అంచనాల ప్రకారం 2004లో దేశంలో 28 లక్షల మత్తుమందు వ్యసనపరులు ఉండేవారు. వారిలో ఎక్కువమంది 15 నుండి 35 సంవత్సరాల వయస్కులు. ముందుముందు ఇంతమంది మత్తుమందు వ్యసనపరులు ఉండడం శాంతి భద్రతలకు పెద్ద సవాలుగా పరిణమిస్తుంది.

అంతరంగిక భద్రతకు భంగం కలిగిస్తున్న క్రొత్త విషయం దొంగనోట్ల వ్యాపారం, అది దేశంలో విస్తరిస్తూ ఉన్నది. యు.పి.ఎ. ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తరువాత ఈ సమస్య క్లిష్టంగా తయారవుతున్నది, అందులోనూ ముఖ్యంగా 2006 తరువాత. **జాతీయ నేరపరిశోధనా సంస్థ** (ఎన్.**ఐ.ఎ.**) అంచనాల ప్రకారం దేశంలో 16 వేళ కోట్ల దొంగనోట్లు ఉండడం ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న పెద్ద సవాలు.

దేశ అంతరంగిక భద్రతకు సంబంధించిన మరో అంశం, ఇప్పటివరకు ప్రజలు పట్టించుకోని అంశం, సైబర్ ఉగ్రవాదం. అంతరంగిక భద్రతకు ఇది తీవ్ర సవాళ్ళను విసురుతున్నది, దానిని ముందుతరంలో వస్తున్న బెడదలా పేర్కొంటున్నారు. ఒక అంచనా ప్రకారం సైబర్ ఉగ్రవాదుల గురిలో భారత దేశం ప్రధాన ఐదు స్థానాల్లో ఒకటి. **ఈ సమస్య ఎంత వేగంగా పెరుగుతున్నది అనడానికి నేరాల లెక్కలు చూస్తే తెలుస్తుంది, 2004లో 23 సైబర్ దాడులు ఉనికిలోకి వస్తే, 2011లో 13,301 అటువంటి సంఘటనలు సంభవించాయి.** భారత దేశంలో సమాచార, రైలు, విమానయానం, స్టాకు మార్కెట్లు, సైనిక స్థావరాలు వీటికి గురయ్యే అవకాశం ఉన్నది.

సైబర్ నేరాలు దేశ అంతరంగిక భద్రతకు ఎలా భంగం కలిగిస్తాయో గత సంవత్సరం వెలుగులోకి వచ్చింది. గత సంవత్సరం ఇంటర్నెట్ ప్రచారం ద్వారా దేశవ్యాప్తంగా మైనారిటీలను రెచ్చగొట్టే ప్రయత్నం

జరిగింది, దాని మూలంగా దేశం అంతటా కొట్లాటలు జరిగాయి. దీనివలన అంతరంగిక భద్రతకు క్రొత్త బెదడలు వచ్చేట్టున్నాయని తెలుస్తున్నది.

## ఎన్.సి.టి.సి. వివాదం

హైదరాబాదులో జరిగిన సంఘటనల తరువాత జాతీయ ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం (ఎన్.సి.టి.సి.) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను నిజాయితీగా చేపట్టాలి. భారత సంయుక్త పాలనా వ్యవస్థకి దానివలన ఎటువంటి భంగం కలుగరాదు. ఉగ్రవాదుల విషయంలో ఈ ప్రభుత్వం యొక్క గత వ్యవహారం నిజాయితీగా లేదు. సమస్య పెద్దదైనా ఉగ్రవాద వ్యతిరేక బిల్లును గుజరాత్, మధ్య ప్రదేశ్ లలో ప్రక్కన పెట్టవలసి వచ్చింది. **ప్రభుత్వం ఉగ్రవాదుల విషయంలో అంత ఆందోళనకరంగా ఉండి ఎన్.సి.టి.సి. లాంటి ఉగ్రవాద వ్యతిరేక సంస్థను కేంద్రంలో ఏర్పరచాలని అనుకొంటుంటే, అది కేంద్రంలో ఉగ్రవాద వ్యతిరేక చట్టాన్ని ఎందుకు తీసుకురావడం లేదు. ఉగ్రవాద బాధితులైన దేశాల్లో, భారత దేశంలో మాత్రమే ఉగ్రవాద వ్యతిరేక చట్టం లేనిది.** ఎన్.సి.టి.సి. పై మా అభిప్రాయాలను ఇప్పటికే పార్లమెంటులో తెలిపాము.

## బాహ్య రక్షణ

అంతరంగిక భద్రతలోనే కాకుండా, బాహ్య భద్రత విషయంలో కూడా సైన్యం అప్రమత్తత ఉండవలసిన తీరులో లేదు, ఎందుకంటే నిరంతర కుంబకోణాల వలన సైన్యానికి కావలసిన ఆయుధాలు సమయానికి అందడం లేదు. సైనిక దళం గత అధ్యక్షులు కూడా ఆయుధాల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. వాయుసైన్యంలో ఎన్నో పరికరాలు పురాతనమైనవి, ఉపయోగయోగ్యం కానివి. ప్రభుత్వం ఆ విషయాలపై దృష్టి సారించడం పోయి, రక్షణ బడ్జెట్టును తరిగించింది. భారత దేశం అంతరంగిక, బాహ్య రక్షణ రంగాల్లో చాలా సున్నితమైన స్థాయిలో ఉన్నది.

## పొరుగు దేశాలు

భారత దేశ పరిస్తితి అద్వితీయమైనది, పూర్తి సవాళ్ళతో కూడినది, ఎందుకంటే ప్రపంచంలోనే ఉగ్రవాదులకు కేంద్రం అయిన పాకిస్తాను మనకి పొరుగు దేశం, దానితో గత సంబంధాలు గొప్పగా లేవు. భవిష్యత్తు ఇంకా క్లిష్టంగా ఉండేట్టున్నది. ఆఫ్ఘనిస్తాన్ నుండి యు.ఎస్., ఎన్.ఎ.టి.ఒ. (నాటో) సైన్యాలు 2014లో వదిలి వెళ్ళిన తరువాత ఈ ప్రాంతంలో భారత పరిస్తితి ఇంకా ఘోరంగా ఉంటుంది.

ఆఫ్ఘనిస్తాన్ నుండి యు.ఎస్., ఎన్.ఎ.టి.ఒ. (నాటో) సైన్యాలు వదిలి వెళ్ళిన తరువాత పాకిస్తాను యొక్క చొరవ, అఫ్ఘనిస్తానులో ఉగ్రవాదుల చర్యలు పెరిగిపోతాయి. ఈ ప్రాంతంలో మారుతున్న రక్షణ వ్యవహారాల్లో

మార్పుల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏదైనా వ్యూహాన్ని పన్నిందా? అఫ్ఘనిస్తానుతో మన సంబంధాలు వ్యాపార పరంగానే మిగిలిపోతాయా లేక వ్యూహాత్మక సంబంధాలు కూడా చేకూర్చే ఆలోచన ఉన్నదా.

పాకిస్తానుతో మన విధానాలు బలహీనంగా ఉండడం వలన జులై 28, 2006 నాడు జువాన్పూర్ లో జరిగిన రైలు పేలుళ్లలో 13 మంది ప్రాణాలు కోల్పోయినప్పటి నుండి, హైదరాబాదు పేలుళ్లలో వందలాది మంది మరణించడం వరకు చాలా ఉగ్రవాద చర్యలను ఎదుర్కొన్నాము. వాటిలో చాలా సంఘటనల్లో పాకిస్తాను యొక్క పాత్ర ఉన్నట్టు తేలింది.

**మనము ఎంత సుతిమెత్తనైన దేశం అంతే కొన్ని డజేన్ల సంఘటనలకిగాను 26/11 దాడుల్లో పాల్గొన్న కసబ్ ని మాత్రమే శిక్షించ గలిగాము. మిగిలిన నేరాల్లో ప్రభుత్వ పరిశోధనలు కొలిక్కి చేరలేదు. అవును, అప్పుడప్పుడూ ప్రభుత్వం ఆ సంఘటనలకి కాషాయ సంబంధాలను అంటగడుతుంది.**

**పాకిస్తాన్ భారత్ పై రకరకాలుగా యుద్ధం తలపెట్టింది, ఉగ్రవాదులకు శిక్షణను ఇవ్వడం ద్వారా, మత్తు మందులను దొంగతనంగా రవాణా చేయడం, దొంగ నోట్లు, ఇంటర్నెట్ పై మత విద్రోహ ప్రచారాలు, అంటే ఒక మిశ్రమ యుద్ధాన్ని కొనసాగిస్తూ ఉన్నది.** యు.ఎస్. ఫ్రాంక్ హెూఫ్ మాన్ యొక్క వ్యూహకర్త మిశ్రమ యుద్ధం అనే పదాన్ని కనిపెట్టారు. దాని అర్థం ఏమిటంటే అది ఎన్నో కోణాలనుండి జరిపేది, కానీ దానిని సరిగ్గా కనుగొనడం అంత సులభం కాదు. ఈ పదం భారత్ పై పాకిస్తాను చేస్తున్న చర్యలకు సరిగ్గా నిర్వచిస్తున్నది. అందువలన, భారత దేశం గొప్ప మనోబలాన్ని ప్రదర్శిస్తూ, దానిని ఎదుర్కోవడానికి సమగ్రమైన విధానాలను రోపొందించాలి. కానీ దురదృష్టం ఏమిటంటే యు.పి.ఎ. ప్రభుత్వం పాకిస్తాన్ ఎడల పటుత్వంలేని, బలహీనమైన విదేశీ విధానాలను అవలంబిస్తున్నది. ఈ బలహీనమైన విధానము శరం□ఎల్□షేక్ నుండి హైదరాబాదు వరకు కనిపిస్తున్నది.

మరోవైపు ఇతర దేశాలు ఉగ్రవాదంపై స్పష్టమైన, కఠినమైన విధానాలను కలిగిఉన్నారు. దీనిని నేను ఉదాహరణతో చెప్పదలిచాను. పాకిస్తాను భూమినుండి ఉగ్రవాద దాడి యు.ఎస్ మీద జరిగితే, దానికి స్పందిస్తూ యు.ఎస్. అధ్యక్షుడు **మిమ్ములను వెతుకుతాము, అంతం చేస్తాము** అని ప్రతిన పూనారు, ఆ మాట ప్రకారం పాకిస్తాను ప్రభుత్వం కళ్ళెదురుగా ఒసామా బిన్ లాడెన్ ను అంతం చేసారు. ఇస్రాయెల్ పై ఉగ్రవాద దాడి జరిగినప్పుడు, అప్పటి ఇస్రాయెల్ ప్రదాన మంత్రి ఇలా అన్నారు, **మేము మిమ్ములను వెతికి పట్టుకొంటాము, మిమ్మల్ని చంపి తీరుతాము** □ ఆ మాట ప్రకారం పూర్తి శక్తిని ఉపయోగించి ఉగ్రవాద స్థావరాలపై చర్య తీసుకొన్నారు. నిరంతరం జరుగుతున్న ఉగ్రవాద దాడుల వెలుగులో పాకిస్తానుపై మన

స్పందన ఏమిటంటే, **మేము మీతో క్రికెట్ ఆడము**. ఇంతకంటే బలహీనమైన, చచ్చు విదేశీ విధాన్నాన్ని మనము ఎక్కడైనా చూడగలమా?

ఇటీవలి కాలంలో చైనా యెక్క ప్రవర్తన కూడా చింతించదగిన విధంగా ఉన్నది. ఇటీవల చైనా కరాచీకి దగ్గరలోని గ్వాడార్ ఓడ రేవు నిర్వహణను చేపట్టింది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులో పదకొండువేల మంది బలగంతో ఒక సైనిక స్థావరాన్ని ఏర్పరుస్తున్నారు. చైనా ఈ విషయాన్ని తిరస్కరిస్తున్నప్పటికీ పాకిస్తాన్ చైనాతో **దిట్టమైన స్నేహాన్ని** పెంపొందించుకొంటున్నది అనేది దౌత్య వర్గాల్లోమసలుతున్న నిజం. పాకిస్తానులోనే కాకుండా, చైనా శ్రీ లంకలోని హంబంతోటలో కూడా నౌకాదళ స్థావరాన్ని ఏర్పరుస్తున్నది.
అతిచురుకైన చైనా వ్యాపారం పేరుతో మాల్దీవ్స్ లో ఉండడం, అది ఏదోరకంగా సముద్రంలో భారత దేశానికి మూడు వైపులా ఏదో తలపెట్టనున్నదని తెలుస్తున్నది. ఒక వైపు చైనా బ్రహ్మపుత్ర నదిపై ఆనకట్ట కడుతున్న విషయాన్ని తిరస్కరిస్తూ ఉంటే, సాటిలైట్ చిత్రాలు దానిని కడుతున్నట్టు తెలుపుతున్నాయి. బంగ్లాదేశ్ కి ఆయుధాలు సర్తఫరా చేస్తుండడం, లేక లాసా నుండి ఖాట్మండుకు రహదారిని నిర్మించడం అన్నీ భారత దేశాన్ని వ్యూహాత్మకంగా పెలిపేయడానికి చేసే ప్రయత్నాలా, కానీ యు.పి.ఎ. ప్రభుత్వం వీటన్నింటినీ చూస్తూ ప్రేక్షకుడులా కొనసాగుతున్నది.

ఇప్పుడు శ్రీ లంకతో మన సంబంధాలు మెరుగ్గా లేవు. భారత, శ్రీ లంకల మధ్య ఉన్న పాల్క్ జలసంధిలో శ్రీ లంకా నౌకాదళం భారత మత్స్యకారులను నిరంతరం హింసిస్తున్నది. భారత మత్స్యకారుల ప్రాణాలను, జీవనోపాదిని కాపాడాల్సిన బాధ్యత యు.పి.ఎ. ప్రభుత్వంపై ఉన్నది. తమ దౌత్యమార్గాల ద్వారా భారత ప్రభుత్వం అక్కడి తమిళులకు పునరావాసం కల్పించి, శ్రీ లంక ఇంతకి ముందు ప్రమాణం చేసిన విధంగా తమిళులకు అధికారంలో భాగస్వామ్యానికి శ్రీకారం చుట్టేట్టు భారత ప్రభుత్వం చూడాలి.

తీస్తా నీటి పంపిణీ ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాలను మార్పిడి చేసుకొనే భాగంగా, భారత ప్రభుత్వం మన దేశానికి సంబంధించిన 13,000 ఎకరాల భూమిని వదులుకొంటుంటే, బంగ్లాదేశ్ దానికి బదులుగా 3,000 ఎకరాల ప్రాంతాన్ని మాత్రమే వదులుకొంటున్నది. ఆ 10,000 ఎకరాల భూమి నష్టపోతున్నందుకుగాను మనకి దక్కే ఆదాయం ఏమిటి అనే ప్రశ్నకు ప్రభుత్వం జవాబు చెప్పడం లేదు.

మాల్దీవుల్లో తిరుగుబాటు విషయంలో కానివ్వండి, నేపాల్ లో అంతరంగిక అనిశ్చిత పరిస్తితి విషయంలో కానివ్వండి, ప్రభుత్వం దౌత్య వ్యవహారాల్లోనూ, విదేశీ విధానంలోను దాని పొరుగు దేశాల విషయంలో దిక్కుతోచని వ్యవహారంతో బాధపడుతున్నట్టు కనబడుతున్నది.

## విదేశాంగ విధానం

భారత దేశం అంతర్జాతీయ వేదికలపై ఒక మహాశక్తిగా గుర్తింపు పొందాలంటే దానికొరకు దాని విదేశాంగ విధానాలను బలోపేతం చేసుకొని, యుక్తితో వ్యవహరించాలి. దానికి ఉదాహరణ, ఎన్.డి.ఎ. పాలనలో, శ్రీ అటల్ జీ యొక్క నాయకత్వంలో అణువిస్ఫోటక పరీక్షలు చేసి, చివరిగా భారత దేశానికి అణుశక్తిగలిగిన దేశంగా గుర్తింపును తెచ్చాము. యు.ఎస్. అధ్యక్షుడు ఒబామా నవంబరు 2010లో భారత పార్లమెంటులో ఇలా అన్నారు: భారత దేశం ఆవిర్భవించడంలేదు, అది ఆవిర్భవించింది. మిత్రులారా, నేను చెప్పదలిచింది ఏమిటంటే ఆ ఆవిర్భావం మే 13, 1998 నాడు పోఖ్రాన్ పరీక్షలు జరిపినపుడు మొదలయ్యింది. ఒబామా యొక్క ప్రకటన బలమైన, విజయవంతమైన ఎన్.డి.ఎ. ప్రభుత్వం యొక్క విదేశాంగ విధానాల నుండి వచ్చిన దీర్ఘకాల ఫలితం.

యు.పి.ఎ. ప్రభుత్వ కాలంలో కూడా భారత దేశం మంచి ఆర్థికాభివృద్ధిని సాధించింది. మేము అధికారాన్ని యు.పి.ఎ. కి అప్పచేప్పినపుడు ఆర్థికాభివృద్ధి 8.4 శాతం ఉండేది. కానీ అది ఇప్పుడు ఐదు శాతానికి పడిపోయింది.

ఇప్పుడున్న ప్రపంచీకరణ యుగంలో ఏ దేశ ఆధిపత్యాన్నయినా దాని ఆర్థికవ్యవస్థ శక్తిని బట్టి గుర్తిస్తారు, దానికొరకు మన ఆర్థిక విధానాలు, విదేశీ విధానాలు, దౌత్యం అన్నీ ఒకే బాటలో సాగాలి. ఇది దౌత్యరంగంలో యుక్తికి సంబంధించిన యుగమే కాకుండా, ఆర్థికవ్యవస్థ దౌత్యం లేకుండా వ్యవహారం పూర్తికాదు.

విదేశాంగ విధానంలో బీజేపికి ఒక క్రొత్త దృక్పదం ఉన్నది, దాని ప్రకారం భారత దేశ ప్రభావాన్ని భవిష్యత్తులో విస్తరించాలి, బలపరచాలి. భారత విదేశాంగ విధానం ఎప్పుడూ ప్రాశ్చాత్య దేశాలవైపే మొగ్గి ఉండేది, ఇప్పుడు తూర్పుదిక్కుకు చూడాలని మాట్లాడుతున్నారు. తూర్పుముఖ విదేశాంగ విధానంలో చైనా, జపానులే కాకుండా మనతో ప్రాంతీయ, రాజకీయ సంబంధాలే కాకుండా శతాబ్దాలకాలంగా సంస్కృతిక సంబంధాలు కలిగిన దేశాలు చాలా ఉన్నాయి, ముఖ్యంగా కొరియా, బర్మా, థాయిలాండు, వియట్నాం, కంబోడియా, లావోస్, సింగపూర్, మలేషియా, జావా, సుమాత్రా, ఇండోనేషియా లాంటివి.

ఈ దేశాలతో మనకి సంస్కృతిక బాంధవ్యాలు ఉన్నాయి. అందువలన, ఆ దేశాలతో సంబంధాలు పెంపొందించుకోనేందుకు భారత దేశం సాంస్కృతిక అంశాలను వాడాలి.

## ఆర్థిక దుర్నిర్వహణ

అటల్ జి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం భారత్ ను మహా శక్తివంతమైన దేశంగా రూపుదిద్దడానికి వేసిన బాటలో, ఇప్పటి ప్రభుత్వం యొక్క ఆదాయవ్యయాలు, ఆర్థిక దుర్నిర్వాహణ, లంచగొండితనం అడ్డుకట్టలా పరిణమించి ప్రగతి వేగాన్ని ఆపేసింది.

**ఈ రోజు ఆర్థిక ఎదుగుదల తరుగుతున్నది, ఆర్థిక మాంద్యం, విదేశీ వ్యాపారాలలో వేలితులు పెరుగుతున్నాయి, నిరుద్యోగం నిరంతరం పెరుగుతున్నది, మన రూపాయ బలహీనమవుతున్నది, పెట్టుబడిదారులలో వ్యవస్థపై నమ్మకం క్షీణించింది, అంతర్జాతీయ రేటింగు సంస్థలు దేశ రేటింగును తగ్గించడం మనము చూస్తున్నాము. మొత్తం మీద భారత దేశం యొక్క పరపతిని అన్నీ విధాలుగా దెబ్బతీసారు అని చెప్పవచ్చు.**

డాలరు విలువతో పోలిస్తే రూపాయ విలువ పడిపోవడమే కాకుండా, దానివలన భారత దేశంపై పెట్టుబడిదారుల నమ్మకం అడుగంటింది. ఒకవైపు ఎన్.డి.ఎ. ప్రభుత్వ కాలంలో భారత దేశం విదేశీ పెట్టుబడులకు చైనా తరువాత ఆకర్షణీయమైన గమ్యంగా వృద్ధి చెందితే, ఆ పరిస్తితి ఇప్పుడు తలక్రిందులైనది. **ఎన్.డి.ఎ. హయాములో అది భారత విజయ పదానికి ప్రతీకగా ఉన్నదని వర్ణించగా, ఇప్పుడు యు.పి.ఎ. పాలనను భారత విజయ పదానికి ముగింపుగా వర్ణిస్తున్నారు.**

మిత్రులారా, 2008 ఎన్నికల సమయంలో యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ధరల పెరుగుదలను పూర్తిగా అదుపులోకి తెస్తామని చెప్పారని నేను గుర్తుచేయదలిచాను. ఆ హామీ ఇప్పుడు ఏమయ్యింది? ఇప్పుడు, అధికారంలో తొమ్మిదేండ్లు గడిపిన తరువాత కూడా, వ్యాపార మంత్రిత్వ శాఖ విడుదల చేసే గణాంకాల ప్రకారం జనవరి 2013లో ధరలు 6.62 శాతం పెరిగాయి. దానిని చూపిస్తూ ధరలు గత 38 నెలల కాలంలో తక్కువ స్థాయికి చేరాయని ప్రభుత్వం దావా చేస్తున్నది. కాని నిజాము ఏమిటంటే, పరిశ్రమల ఉత్పత్తుల ధరలు తరుగుతుండగా, సరైన మోతాదులో అందుబాటులో లేనందున నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. దానివలన, సామాన్య వినియోగదారులు కట్టే ధరలు జనవరి 2013లో సంవత్సరానికి 11.88 శాతం పెరిగాయి.

దేశ ఆర్థిక మాంద్యాన్ని 5.2 శాతానికి తగ్గించడానికే ప్రభుత్వం గాసు, డీసల్ పై రాయితీలను కోసిందని ఆర్థిక మంత్రిగారు చెబుతున్నారు. యు.ఎస్. తో పోల్చినప్పుడే కాకుండా, పాకిస్తాను, శ్రీ లంకలతో పోలిస్తే కూడా మన పెట్రోలు ధరలు ఎక్కువగా ఉన్నాయి. దానికి ఎవరు బాధ్యులు? అది కూడా మన అవసరాలలో 30 శాతం ఉత్పత్తులు దేశంలోనే జరుగుతున్నప్పుడు. పెరుగుతున్న పెట్రోలు ఉత్పత్తుల ధరలు పట్టణాలలో మధ్య తరగతి ప్రజల వెన్ను విరిచినంత భారంగా తయారయ్యింది.

ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టులో ధరల అదుపు కొరకు, ఆర్థికాభివృద్ధిని పునరావృతం చేయడానికి ఎటువంటి ప్రయత్నమూ చేసినట్టు కనబడడం లేదు. వ్యవసాయ రంగంలో రవాణా, సరఫరాలను ఇంకా ప్రభావవంతంగా నిర్వహించడానికి ఏ విధానమూ చేపట్టలేదు. అందువలన, మరలా ధరలు పెరిగే అవకాశం ఉన్నది. ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలకు చేసిన కేటాయింపులు అవసరాలతో పోలిస్తే చాలాతక్కువ. రైలు బడ్జెట్టులో ప్రయాణ చార్జీలను పెట్రోలు, డీసల్ ధరలతో సమన్వయము చేయాలని ప్రతిపాదించారో చూస్తే, ధరలు ఇక తరచుగా పెరుగుతూనే ఉంటాయని చెప్ప వచ్చు.

దానికితోడు, యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వడ్డీ రేట్లను తరచుగా పెంచింది. అది ధరల పెరుగుదలను అదుపు చేయడానికేనని వారి వాదన, కానీ వడ్డీ రేట్లతో పాటు ధరలు కూడా పెరుతూనే ఉండడాన్ని మనము చూసాము. దీనివలన పరిశ్రమల్లో పూర్తివ్యవస్థ కుప్పకూలింది, నిరుద్యోగ సమస్య అతివేగంగా పెరిగింది.

**ఎన్.డి.ఎ. పాలనలో మన దేశం ఆర్థిక వ్యవస్థ మిగులుతో ఉంటే, యు.పి.ఎ. పాలనలో అది వేలితిలో మిగిలింది. ఈ రోజు ఆర్థిక యంత్రాన్ని మరలా పున: ప్రారంభం చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది.**

## వర్తక సంస్థల్లో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు

సాంఘిక సంస్థలు, రాజకీయ పార్టీల ఆలోచనకు విలువివ్వకుండా, యు.పి.ఎ. ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తుల అవసరాలపై దాడిని తలపెడుతూ, వర్తక సంస్థల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతినిచ్చింది. పార్లమెంటులో బిల్లు అనుమతిని పొందడం కొరకు ప్రభుత్వం ఆ విషయంపై సత్యదూరం అయిన రంగురంగుల చిత్రాన్ని ప్రదర్శించింది. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు కూడా తమ ప్రజలను చిన్న విక్రయ కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయమని విన్నవిస్తున్నారు. అయినప్పటికీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులే సమస్యలన్నింటికీ పరిష్కారం అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. నిజానికి చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తులు దాని వలన దెబ్బతింటారు, రైతులు కూడా దాని వలన లబ్ది పొందజాలరు, చాలామంది ఉద్యోగాలు కోల్పోతారు.

**బీజేపి చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తుల అవసరాలను కాపాడుతాము అని హామీ ఇస్తున్నది, మాకు కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం దొరికితే దానికొరకు కావలసిన అన్నీ చర్యలూ తీసుకొంటుంది.**

ఈ సందర్భంగా నేను గుర్తు చేసేది ఏమిటంటే, జులై 2008లో భారత□యు.ఎస్. ల మధ్య అణు లావాదేవీలపై పార్లమెంటు అనుమతి కోసం, అది ఉంటే మన విద్యుత్ సమస్యలు పూర్తిగా మరుగైపోతాయని ప్రభుత్వం చెప్పింది, కానీ నాలుగున్నర ఏండ్ల తరువాత విద్యుత్ అందుబాటులో మార్పెమైనా వచ్చిందా?

ఇప్పటి పరిస్తితి ఏమిటంటే, గత సంవత్సరం జూలై లో విద్యుత్ రంగ విఫలత కారణంగా దేశంమొత్తం అంధకారంలో మునిగింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కూడా ఇటువంటిదేదో జరుగనున్నది.

## లంచగొండితనం

యు.పి.ఎ. ప్రభుత్వం గత తొమ్మిదేన్నుగా లంచగొండితనంపై చీకటి పర్వాన్ని వ్రాసింది, అది ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్నట్టు కనబడుతున్నది. అది ఎప్పుడూ బాధ్యత తీసుకోవద్దు, మరియు ప్రతి విషయాన్నీ ఎన్.డి.ఎ. తో ముడిపెట్టు అన్నట్టుగా ఉన్నాయి.

వాటిలో ఇటీవల వెలుగులోకి వచ్చింది ఆగస్తా వేస్టులాండు హెలికాప్టర్ల వ్యవహారం. ఆ హెలికాప్టర్ కంపెనీ ప్రధానాధికారిని భారతీయులకు ముడుపులు చెల్లించిన నేరంపై ఇటాలీలో అరెస్టు చేయడం జరిగింది.

ఆ అధికారిని ఇతాలీలో అరెస్టు చేయబడడం ఆశ్చర్యకరం. కానీ యు.పి.ఎ. ప్రభుత్వానికి భారత దేశంలో ఎవరు ముడుపులు పుచ్చుకోన్నారన్న విషయం ఇంకా రహస్యంగానే ఉన్నది. ఒకవేళ దానికి తెలిసినా నిశ్శబ్దాన్ని పాటిస్తున్నది. ప్రభుత్వం పదకొండు నెలలు నిశ్శబ్దాన్ని పాటించి, ఆ తరువాత ఆ కంపెనీ తప్పేమీ లేదని ప్రకటించింది. ఆ విషయం ప్రజల దృష్టికి వచ్చేటప్పటికి, యు.పి.ఎ. ప్రబుత్వం దాని పద్ధతి ప్రకారం మాటమార్చి ఆ వ్యవహారం ఎన్.డి.ఎ. ప్రభుత్వం హయంలో కుదుర్చుకోన్నదని అంటున్నారు, కానీ అది గత తొమ్మిదేన్నుగా అధికారంలో లేదు.

భారత-యు.ఎస్. అణు సంబంధాల వ్యవహారం, సి.డబ్లు.జి, 2జి, ఆగస్తా వేస్టులాండు హెలికాప్టర్ల వ్యవహారం, అన్నీ విధానాలు ఎన్.డి.ఎ. నే చేస్తే, గత తొమ్మిద్దేన్నుగా మీరేమి చేస్తున్నట్టు? ఒకవేళ ఎన్.డి.ఎ. విధాననిర్ణయాలు చేసిఉంటే, వాటిని భ్రస్టు పట్టించిన బాధ్యత మీదే, ఆ విధంగా మీరు రాజకీయాలు ఆడుతున్నారు.

**ఎవరినీ వదిలేది లేదు, అని రక్షణ మంత్రి అంటారు. చట్టం యొక్క చేతులు చాలా పొడవైనవని అంటున్నారు, కానీ ఈ రక్షణ మంత్రి, యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలో కొనసాగినంత వరకు చట్టం యొక్క చేతులు హెలికాప్టర్ల వ్యవహారంలోని నేరస్తులున్న ఎత్తుకి ఎదగగలవా అనే సందేహం నాలో ఉన్నది. నేరస్తులని పట్టుకోవాలనే నిజమైన తాపత్రయం ప్రభుత్వానికి ఉంటే, జే.పి.సి. ని నియమించడం లాంటి కనికట్టులకు పాల్పడకుండా, సరైన ఎఫ్.ఐ.ఆర్. ని నమోదు చేసి, నేర పరిశోధనను మొదలు పెట్టిఉండేది.**

యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క ఈ అవినీతికరమైన విధానం వలన, భారత దేశం ఏదైతే ఒక ఐ.టి. కేంద్రంగా పెరుగాంచిందో అది ఇప్పుడు లంచగొండి దేశంగా ప్రబలింది.

ఈరోజు వచ్చిన అవినీతి, లంచగొండితనం మచ్చు ఇంతకి ముందెన్నడూ ఎరుగనిది. ఇప్పుడు మన దేశాన్ని ప్రపంచంలో అవినీతికి పేరుమోసిన దేశాలతో పోలుస్తున్నారు.

ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ భారత దేశాన్ని అవినీతి ప్రాబల్యం లెక్కలో 94వ స్థానంలో ఉంచింది. మొదటిసారి 2007లో భారత దేశం 180 అవినీతి ప్రాబల్యం ఉన్న దేశాల్లో 72వ స్థానాన్ని పొందింది (ఇప్పుడది ఇంకా దిగజారింది). ప్రపంచ బ్యాంకు యొక్క దేశం పనితీరు మరియు సంస్థల పరిశీలన పై విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత దేశంని అవినీతిపరమైన దేశంగా పేర్కొన్నారు.

ప్రపంచ బ్యాంకు యొక్క వ్యాపార సరళి లెక్క ప్రకారం భారత దేశానికి 183 దేశాలలో 132వ స్థానాన్ని ఇచ్చారు. అది హెూండురాస్, గాజా స్ట్రిప్ లాంటి ప్రాంతాలకంటే అధమంగాను, నైజీరియా, సిరియా లాంటి వాటికంటే మెరుగ్గాను ఉన్నది.

మ్యాన్మార్, సుడాన్, ఆఫ్ఘనిస్తాన్, సోమాలియా, ఉత్తర కొరియా, ఆ లెక్కల్లో ప్రపంచంలోనే అధమ స్థానంలో ఉన్నాయి. అవినీతిని, లంచగొండితనాన్ని మనము అదుపు చేయకపోతే, మన దేశం ఇప్పటికే అతి లంచగొండి దేశాలుగా పేరుపొందిన దేశాల సరసన చేర్చబడే అవకాశం ఉన్నది.

గత తొమ్మిదేళ్లలో అవినీతి పెద్ద ఎత్తున ప్రబలడానికి కారణం కాంగ్రెస్సే నని మేము ఆరోపించేది. ఇప్పుడు కాంగ్రెస్ ఎంత వరకు అవినీతిలో కూరుకొని పోయిందంటే, దాని ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి అబ్రహం లింకన్ ఇచ్చిన నిర్వచనాన్నే మార్చేసింది. ఈ ప్రభుత్వం అవినీతిపరులుపెట్టిన, అవినీతితో నిండిన, అవినీతి కోసం పెట్టిన ప్రభుత్వంలా నాకు తోచుచున్నది.

మిత్రులారా, ప్రజలు మామూలుగా పేరు␣ఫలాలకు సంబంధించి చూస్తారు. కొన్నిసార్లు సమస్యకి పరిష్కారం అదేవిధమైన పేరులోనే ఉంటుంది. ఉదాహరణకి, **రాముడు రావణున్ని చంపాడు, కృష్ణుడు కంసున్ని చంపాడు, ఒబామా ఒసామాని చంపాడు, అదే విధంగా కరప్షన్ (అవినీతి) కాంగ్రెస్ ని చంపుతుందని మేము నమ్ముతున్నాము.**

మిత్రులారా, ఆర్థిక శాస్త్రంలో ఆపర్చ్యునిటి కాస్ట్ అనే సిద్ధాంతం ఉన్నది, దాని ప్రకారం ఒక పనిపైన పెట్టిన ఖర్చును, ఆ తరువాత మరోపనిపైకి మరలిస్తే ఆక్రొత్త ప్రాజెక్టు విలువను నిర్నయించేప్పుడు క్రొత్తపనిని చేపట్టే ముందు పనిమీద పెట్టిన ఖర్చును కూడా పరిగణించాలి. ఈ ఆర్థిక శాస్త్ర సిద్ధాంతాన్ని మనము అవినీతిలోకి వెళ్ళిన డబ్బు విషయానికి వర్తిస్తే, అవినీతికి మనము కట్టేధర మనము ఊహించే దానికంటే చాలాపెద్దది.

**బొగ్గు కేటాయింపుల్లో, 2జి స్పెక్ట్రం, ఆహార ధాన్యాల కుంబకోణం, ఇతర కుంబకోణాల్లో దొంగిలించిన లక్షల కోట్ల రూపాయల ప్రజా సొమ్మును పద్ధతిగా ఖర్చు పెడితే దేశం మొత్తంలోని గ్రామాలు, పట్టణాలను పక్కా రోడ్ల**

**ద్వారా కలిపి వాటికి విద్యుత్ సరఫరా కూడా చేయగలిగేవారము. కొన్నివేల వైద్యశాలలు, స్కూళ్ళు ప్రారంభించగలిగే వారం, అంతేగాక ప్రపంచ స్థాయి సాంకేతిక విజ్ఞాన కేంద్రాలను, సైనిక దళాలకు వందలాది క్రొత్త ఆయుధాలను ఇవ్వగలిగే వారము. అందువలన, మన దేశంలో అవినీతి లేకపోతే, మనది ఇప్పుడొక మహా శక్తివంతమైన దేశంగా ప్రజ్వరిల్లి ఉండేది, అని నేను భావిస్తున్నాను.** కానీ దానికి వ్యతిరేకంగా, ఇప్పటి ప్రభుత్వం దాని అవినీతిపరమైన విధానాల వలన, సామాన్య ప్రజల ఆలోచనలో ఒక ప్రతిఘటనా స్వభావానికి ఆజ్యం పోసింది, దానివలన మన సమాజం మొత్తం ఒక అగ్నిపర్వతంపై కూర్చొన్నట్టున్నది, దానిని ముందుగా మనము ఆపాలి.

**ఈ ప్రభుత్వం యొక్క ఆర్థికాభివృద్ధిని ఒక గణిత శాస్త్ర సూత్రంగా చెప్పాలంటే అది 8/9, 4/5 గా పేర్కొనవచ్చు.** ఇదేమిటి అని మీరడగవచ్చు. ఎన్.డి.ఎ. ప్రభుత్వ హయాంలో ఆర్థికాభివృద్ధి 8/9 శాతం ఉండేది, ధరల పెరుగుదల దాదాపు 4/5 శాతం ఉండేది. కానీ 8/9 సంవత్సరాల యు.పి.ఎ ప్రభుత్వ పాలనలో ఈ సూత్రాన్ని తిరగవ్రాసారు. ధరల పెరుగుదల 8/9 శాతానికి చేరగా, ఆర్థికాభివృద్ధి దాదాపు 4/5 శాతానికి పడిపోయింది.

బీజేపి, ఎన్.డి.ఎ. పాలిత రాష్ట్రాలలో కూడా ఆర్థికాభివృద్ధి గొప్పగానే ఉన్నది.

కేంద్రంలో మనము అధికారంలోకి వస్తే మనము సరాసరి 9 నుండి 10 శాతం ఆర్థికాభివృద్ధి కోసం ప్రయత్నించడమేకాక, ఇంకాగొప్ప ఆశయాలను సాధించడానికి కావలసిన ఆర్థిక విధానాలను రూపొందిస్తాము. 21వ శతాబ్దాన్ని ఆసియా ఖండం యొక్క శతాబ్దంగా ప్రపంచమంతా భావిస్తున్నారు, భారత దేశం దానికి నాయకత్వం వహించాలి, ఆ బాటలో మనము చైనాను మనసులో ఉంచుకొని విధానాలను రూపొందించాలి. ఇప్పుడు చైనా యొక్క గరిష్ట దేశ ఉత్పత్తులు (జి.డి.పి.) 8.5 ట్రిలియన్ డాలర్లు కాగా, భారత దేశానిది 1.8 ట్రిలియన్ డాలర్లుగా ఉన్నది. ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని మనసులో ఉంచుకొని విధానాలు రూపొందించాలి.

ఆర్థికవ్యవస్థ, రక్షణ వ్యూహాత్మక రంగాల్లోనే కాకుండా, యు.పి.ఎ. ప్రభుత్వ హయాములో వ్యవసాయ రంగంలో కూడా కుంబకోణాలు వెలుగులోకి వస్తున్నాయి. పత్రికల్లో వచ్చిన వార్తలను బట్టి చూస్తె, 2008లో కేంద్రం ప్రకటించిన రుణాల మాఫీ పధకంలో చాలా అవినీతి జరిగినట్టు తెలుస్తున్నది.

పత్రికల వార్తల ప్రకారం 3.5 కోట్ల రైతుల లబ్దికోసం ఉద్దేశించిన పధకం చాలా అబందరం, జరగకూడనివి జరిగాయని సి.ఎ.జి. వెలుగులోకి తెచ్చింది. కాని అది 90,000 ఖాతాల నమూనా ఆధారంగా మాత్రమే పసిగట్టిన విషయం. ఈ జాతీయ మండలి సమావేశం నుండి సి.ఎ.జి. గారి ప్రధాన పరిశీలనలో వెలువడిన

ప్రకారం 2008లో ప్రకటించిన రైతుల రుణాల మాఫీ పథకాన్ని అడ్డుపెట్టుకొని కుంబకోణానికి పాల్పడ్డ విషయాన్ని విచారించి, దానిలో పాల్గొన్నవారిని శిక్షించాలని కోరుతున్నాను.

## రైతులు, అణగారినవర్గాలు

ఇప్పటి భారత ఆర్ధికవ్యవస్థ యొక్క పరిస్తితి ఏంటంటే ఎన్.డి.ఎ. హయంలో సాధించిన ప్రగతిలో ఇప్పడు సగానికి దిగజారింది. ధనవంతులు. పేదవారి మధ్య ఉన్న అగాధం త్వరితంగా పెరిగిపోతున్నది.

ప్రపంచ విఖ్యాతి చెందిన న్యూ యార్క్ టైమ్స్ (మే 5, 2012) ఐరోపాని మరిచిపోండి, భరత్ ను గురించి చింతించండి, అనే ఒక వ్యాసంలో భారత ఆర్ధికవ్యవస్థను గురించి ప్రస్తావిస్తూ ఇలా వ్రాసింది, మనసును కలత చెందించే విషయం ఏమిటంటే తరిగిన అభివృద్ధి అసమానంగా విస్తరించడం, భారంలో ఎక్కువ భాగం పేదలపై పడడం. యూరో జోన్ లోని సమస్య దీనితో పోలిస్తే చాలా చిన్నది.

**ధనవంతుల, పేదల మధ్య పెరుగుతున్న అఘాదాన్ని న్యూ యార్క్ లో కూర్చోని వారు చూడగలిగితే, క్రొత్త ఢిల్లీలో ఉన్న వారికి అది కనబడడం లేదు.** ఇక్కడ భారత ప్రభుత్వం పేదవారి లెక్కలను ఏ విధంగా నిర్ణయించాలి రూ. 32 లేక Rs 26 ప్రకారమా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతూ ఉన్నది. ప్రభుత్వ నాయకులు మనస్పూర్తిగా పేదరిక నిర్మూలనకు కృషి చేయాలేగాని, గణాంక వివరాలను తారుమారు చేసిమాత్రం కాదు, అని నేను భావిస్తున్నాను. **పేదరిక బాధలను పేదల కండ్ల ద్వారా చూసే ప్రయత్నం చేయండి, గణాంకాల ద్వారా కాదు.**

ఆర్ధిక మంత్రిత్వశాఖ యొక్క హై పవర్ కమిటీ తమ నివేదికలో దేశంలోని పరిశ్రమల్లో 98 శాతం అవ్యవస్తీకృత రంగంలో ఉన్నాయని తెలిపింది. కానీ ఇంతపెద్ద రంగం బ్యాంకు రుణాలలో 1.4 శాతాన్ని మాత్రమే పొందు తున్నాయి. ఆర్ధిక వ్యవస్థపై ఆలోచన ఎలా ఉండాలంటే, బహుళ జాతి కంపెనీలకే కాకుండా, అభివృద్ధి యొక్క వెలుగు పల్లెలలోని రైతులకు, రోడ్లపై రిక్షా లాగే వారికి, డాబాలు నడిపే పనివారికీ అందేట్టు చూడాలి.

ఇప్పటి ప్రభుత్వం యొక్క ఆర్ధిక విధానం దేశములో పెద్దవర్గం అయిన వ్యవసాయదారులను పట్టించుకోని విధంగా వ్యవహరిస్తున్నది. సగటున ప్రతి 12 గంటలకు ఒకరు చొప్పన రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. జనాభాలో 70 శాతంమంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారు, వారు చాలా దీన స్తితిలో జీవిస్తున్నారు. ఈ ప్రభుత్వం రుణాల మాఫీ పథకంలో అవినీతికి పాల్పడి ఖండించదగిన దాని పట్టించుకోని విధానాన్ని బయటపెట్టింది.

రైతుల్లో 58 శాతం మంది పేదరిక రేఖకు దగ్గరగా జీవిస్తున్నారు. ఐక్య ఐరోపాలోను, యు.ఎస్. లోను రైతులకు రాయితీలు విరివిగా దొరకుతాయి, అయితే ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడే భారత దేశంలో అనుసరించే ఆర్థిక విధానం వ్యవసాయాన్ని ఉత్పత్తి దాయకంకాని రంగంగా భావించి, వారిని ఇతర వృత్తుల వైపు మొగ్గేట్టు పురమాయిస్తున్నది. ఒక దశాబ్దంగా వ్యక్తిగత వ్యవసాయ ఉత్పత్తులు సగటున ఒక శాతం పెరుగుదలకు పరిమితమయ్యాయి. సాగు భూమి గత 30 ఏండ్లుగా 1250 లక్షల హెక్టేర్లకు మించి ఒక అగుళం కూడా పెరగలేదు. అయినప్పటికీ వ్యవసాయం దేశంలో అన్నింటికంటే అతిపెద్ద ఉపాదికల్పించే రంగం. 2011వ సంవత్సరంలో మొత్తం పనిచేసే వారిలో 45.5 శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేసేవారు.

**భారత జనాభాలో 40 శాతం మంది 13 నుండి 35 ఏండ్ల వయస్కులు, అంటే యువకుల్లో మూడింట రెండు భాగాలు గ్రామాల్లో నివసిస్తున్నారు. కావున, యువతను అభివృద్ధి చేయాలి అనే ఆశయాన్ని వీరిని విస్మరించి సాధించడం కష్టం.**

ప్రపంచంలోనే అతి పెద్దదైన, అతి సారవంతమైన, అత్యంత జనసముదాయం కలిగిన సాగు భూమి భారత దేశంలోనే ఉన్నది. అందువలన, మన ప్రకృతి వనరులను, సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థిక విధానాలను రూపొందించాలి.

ప్రపంచం ఆర్థికంగా ఎంత వేగంగా పెరిగినప్పటికీ, దానికి అతిపెద్ద అవసరం ఆహారధాన్యాలు. భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల ఉత్పత్తి కేంద్రంగా తయారయ్యే సామర్థ్యం ఉన్నది. మనం గనుక 21వ శతాబ్దంలో భారత దేశాన్ని ప్రపంచ నాయకత్వంలో చూడాలంటే, మన దేశం పరిశ్రమల ఉత్పత్తులు, ఆర్థిక లేక మేధా సంపత్తిలోనే కాకుండా, వాటిలో ఇప్పటికే ఎన్నో దేశాలు దావా చేస్తున్నాయి, అందువలన భారత దేశం వ్యవసాయ మూలస్థానంగా కూడా ఎదగాలి. ఎందుకంటే, భారత దేశానికి మాత్రమే ముందునుంచి భూగోలికమైన, ప్రకృతి సిద్ధమైన, నైపుణ్యంగల మానవ సంపదలున్నాయి.

**కేంద్రంలో ప్రభుత్వ అధికారం మనకు అప్పచెబితే, 21వ శతాబ్దంలో భారత దేశాన్ని ప్రపంచంలో మేధా సంపత్తిలోనే కాకుండా, వ్యవసాయ మూలస్తానంగా కూడా రూపు దిద్దుతాము అని తీర్మానిస్తున్నాము.**

అది మన పనితీరులో కనబడుతున్నది. మన రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో మెరుగైన పనితనం చూపిస్తున్నారు. గుజరాతులోని ప్రతిరైతూ తమ పొలంలో మట్టియెక్క గుణగణాలను తెలుపుతున్న కార్డును చూపిస్తూ ఉంటే, మధ్య ప్రదేశ్ లో వ్యవసాయ రంగం అభివృద్ధి రికార్డు స్థాయికి, అంటే 18.96 శాతానికి చేరింది. కర్నాటక, ఆ తరువాత మధ్య ప్రదేశ్ వడ్డీ లేకుండా రైతులకు రుణాలు ఇచ్చే రాష్ట్రాలు అయ్యాయి. ఇవి మన పాలనలో ఉన్న ఇతర రాష్ట్రాలైన గుజరాత్, మధ్య ప్రదేశ్, చత్తిస్ గర్, కర్నాటక రాష్ట్రాల్లోలాగే ఇతర పతకాలను నిర్వహిస్తున్నారు.

స్నేహితులారా, ఈ దేశానికి వ్యవసాయ శాఖామంత్రిగా నేను పనిచేసాను. రైతుల బాధలను ప్రత్యక్షంగా చూసే అవకాశం నాకుదక్కింది. మనము అధికారంలోకి వచ్చే అవకాశం వస్తే, మనము ఇవి చేసేందుకు ప్రయత్నిస్తాము:

- కనిష్ఠ మద్దతు ధర (ఎం.ఎస్.పి.) మాత్రమే కాకుండా రైతులకి వారి ఆదాయానికి ఇన్సూరెన్సు ఉండాలి. మేము అధికారంలోకి వస్తే వ్యవసాయదారుల ఆదాయంపై ఇన్సూరెన్సు పతకాన్ని అమలు చేస్తాము.
- మేము ఆహారభద్రతా పథకాన్ని ప్రయోజనకరంగా మార్చి, ఛత్తీస్ గర్ లో చేసినట్టు పి.డి.ఎస్. లో సంస్కరణలు చేపడతాం.
- నీటి మట్టం, పంటనీరు ఇబ్బందులను తీర్చేందుకుగాను జాతీయ నీటి విధాన్ని తయారు చేస్తాము.
- వ్యవసాయ రుణాల విధానాన్ని పున:పరిశీలిస్తాము.
- పాల ఉత్పత్తులు, పాడిపశువుల పెంపకం అంశాలకు ప్రాముఖ్యతను ఇస్తాము.
- రసాయన ఎరువులు వాడుకం వలన పంజాబు, హర్యానా లలో భూమిలో సత్తువ తరిగిపోయింది, వారి భూమిని మరలా బలోపేతం చేయడం కొరకు, అతిసూక్ష్మ పోషకపదార్థాలను వారికి సరసమైన ధరలకు దొరికేట్టు చూస్తాము.
- గ్రామ స్థాయిలో విద్యుత్తు, నీటి సరఫరా సరళీకృతం చేసేందుకు సూర్యరశ్మి, గాలి, బయోగాసుల వినియోగంతో ఒక సంయుక్త విధానాన్ని తయారు చేస్తాము.
- వీలయినంత వరకు వ్యవసాయ రంగంలో ప్రకృతిసిద్ధమైన పద్ధతులను ప్రోత్సహిస్తాము, వరి, గోధుమ పంటలను తక్కువ నీటితో, ప్రకృతి ఎరువులతో సాగుచేసే స్వదేశీ విధానం, అంటే సిస్టం అఫ్ రైస్ ఇంటేన్సిఫికేషన్ (ఎస్.ఆర్.ఐ.), సిస్టం అఫ్ వీట్ ఇంటేన్సిఫికేషన్ (ఎస్.డబ్లు.ఐ.) పద్ధతులను ప్రోత్సహిస్తాము. వీటిని జి.ఏమ్. సాంకేతిక విజ్ఞానాన్ని వాడకుండానే సాగుచేస్తారు. ఈ పద్దతుల పరీక్షా సమయంలో చాలామంచి ఫలితాలు వచ్చాయి.

## స్త్రీలపై పెరుగుతున్న నేరాలు

రెండు నెలల క్రితం డిసెంబరు నెలలో రాజధాని ఢిల్లీలో ఒక స్త్రీపై చేసిన భయానక బలాత్కారం దేశం మొత్తంలో మనోభావాలను కుదిపేసింది. జస్టిస్ జే.ఎస్. వర్మ కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డినన్సును తీసుకొచ్చింది, దానిపై ఇంకా పార్లమెంటులో చర్చించాల్సి ఉన్నది.

బీజేపి అభిప్రాయం ప్రకారం బలాత్కారం లాంటి భయానక నేరాల్లో బాధితురాలు చనిపోవడంగానీ లేక జీవితకాలం వికలాంగులుగా ఉండవలసి వస్తే లేక ఆసిడ్ విసరడం ద్వారా దేహాన్ని వికృతం చేసే ప్రయత్నం చేస్తే, వారికి మరణ దండన విధించాలి.

గట్టి చట్టాలను చేయడం వలన స్త్రీలపై జరిగే నేరాలు ఆగిపోవు. దానికోసం వివిధ స్థాయిల్లో పని చేయాల్సి ఉంటుంది. మొదటగా, పోలీసు, ఇతర అధికారుల్లో చొరవ, అవగాహన కల్పించాలి, రెండవది, సమాజంలో జాగృతీకరణ కార్యక్రమాలను చేపట్టాలి, వాటిలో స్త్రీలను కూడా కలుపుకు రావాలి, మూడవది, నీతి శాస్త్రంలో విద్య, సంస్కారాలలో శిక్షణ తప్పని సరిగా చేయాలి.

## యువత

భారత దేశం ప్రపంచ దేశాలలో తక్కువ వయసు కలిగిన దేశం. ప్రపంచంలోని ఎక్కువ యువకులు మన దేశంలోనే ఉన్నారు. భారత దేశ యువత సాఫ్టువేర్ రంగంలో అంతర్జాతీయంగా తమ గుర్తింపును చాటుతున్నారు.

కానీ ఇంకొన్ని నిజాలు ఉన్నాయి, మూడులో రెండు భాగాల మంది యువత గ్రామాల్లో నివసిస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలయిన ఝార్ఖండ్, ఛత్తీస్ గర్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్, బెంగాల్, బీహార్ లాంటి రాష్ట్రాలలో ఉన్న యువత ఎక్కువగా ఈ పేదరికంతో పోరాడుతున్నారు, నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారు, అంతేగాక నక్సలైట్ల ప్రభావం యువత మీద ఎక్కువగా ఉంటున్నది.

ఇక్కడ చెప్పదలిచింది ఏమిటంటే, దేశంలో యువత సమస్యలు రకరకాలుగా ఉన్నాయి. వాటిలో అతి పెద్దడి నిరుద్యోగ సమస్య, దీనివల్లనే యువత నేరాలు, ఉగ్రవాదంవైపు లాగబడుతున్నారు.

ఎన్.డి.ఏ. ప్రభుత్వ హయంలో ఉపాది కల్పించడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. స్వతంత్ర్య భారత దేశ చరిత్రలో ఎక్కువ ఉద్యోగావకాశాలు సృష్టించడం జరిగింది, కానీ యు.పి.ఏ. ప్రభుత్వం యెక్క తప్పుడు ఆర్థిక విధానాల వలన నిరుద్యోగ సమస్య నిరంతరయంగా పెరిగింది. దేశ ఆర్థికాభివృద్ధి 5 శాతం వద్దే నిలిస్తే కోట్ల సంఖ్యలో యువత ఉద్యోగావకాశాలు కోల్పోయే అపాయం ఉన్నది.

యువతకి సంబందించిన ఇంకొక అంశం పడిపోతున్న నీతివిలువలు. ఢిల్లీలో జరిగిన సామూహిక బలాత్కారం విషయంలో ఏదోఒక రకంగా ఈ అపాయం స్ఫురిస్తున్నది. సమాజం, ప్రభుత్వం కలిసి యువతలో భారత, నీతి సూత్రాల వైపు మొగ్గును పెంచాలి.

## భారత దేశంలో శరణార్ధులు

పాకిస్తానులో నివసించిన మైనారిటీలు ముఖ్యంగా భారత దేశానికి సంబంధించిన కుటుంబాలు గత క్రొద్ది రోజులుగా శరనార్దులుగా వస్తున్నారు. ఇప్పటివరకు శరణార్ధుల ఉపాధి, పునరావాసంపై సరైన విధానం లేనందున, భారత దేశంలోకి వస్తున్న శరణార్ధులు అనిశ్చిత పరిస్తితుల్లో జీవిస్తున్నారు.

**శరణార్ధులకి, చొచ్చుకొని వచ్చేవారికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని స్పస్తం చేస్తూ ఒక స్పష్టమైన శరణార్ధుల విధానాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉన్నది. అనాదిగా బాధితులు గుంపులుగా భారత దేశానికి శరణార్ధులుగా రావాడ జరుగుతున్నది. కానీ ఈ అంశం చాటుగా విదేశీయులు చొరబడడాన్నిఎట్టిపరిస్తితుల్లో ప్రోత్సహించరాదు. నిజమైన శరణార్ధులుగా గుర్తింపబడే వారికోసం ఒక స్పష్టమైన, ప్రత్యేకమైన శరణార్ధుల పునరావాస విధానాన్ని రూపొందించాలి. మేము ప్రభుత్వం ఏర్పరిచే అవకాశంవస్తే ఒక హేతుకమైన శరణార్ధుల విధానాన్ని రూపొందిస్తాము.**

## జమ్మూకాశ్మీరు

పంచాయతి స్థాయిలో ఉగ్రవాదులు ప్రజాస్వామ్యాన్ని అణగత్రొక్కాలనే ప్రయత్నాలను మేము ఖండిస్తున్నాము. జమ్మూకాశ్మీరు ప్రభుత్వం పంచాయతీలకు ఆర్ధిక సహాయాన్ని ఇవ్వడానికి సంకోచించడమే కాకుండా, సర్పంచిలకు భద్రతను కల్పించడంలో కూడా విఫలమైనది. గత సంవత్సర కాలంలో ఉగ్రవాదులు ఎందరో సర్పంచిలను హతమార్చారు, వారి పదవులకు రాజీనామా చేయాలని వారిని హెచ్చరించారు. ఉగ్రవాదుల భయంతో వందలాది సర్పంచిలు సామూహిక రాజీనామాలు సమర్పించారు. సర్పంచిలకు భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, అది దానిని మన్నించలేదు. ఈ విషయంపై ప్రధాన మంత్రికి ఒక ఉత్తరం వ్రాసాను, కానీ యు.పి.ఏ. ప్రభుత్వం దానిపై మాటా పలుకు లేకుండా ఉన్నది.

**జమ్మూకాశ్మీరు అసెంబ్లీలో 111 స్థానాలు ఉన్నాయి, కానీ ఎన్నికలు 87 స్థానాలకు మాత్రమే జరుగుతాయి, మిగిలిన 24 స్థానాలు పాకిస్తాను ఆక్రమిత కాశ్మీరులో (పి.ఒ.కె.) ఉండడం వలన అవి ఖాళీగా ఉంటాయి. ఆ 24 స్థానాలను కూడా పి.ఒ.కె. నుండి నిరాశ్రయులుగా వచ్చిన వారిని నియమించడం ద్వారా భర్తీ చేయాలని మా అభిప్రాయం.**

## తెలంగాణా, ప్రత్యేక రాష్ట్రంపై వివాదం

తెలంగాణా ప్రజల ఉద్యమం చాలా ఏండ్లుగా కొనసాగుతున్నది, కానీ కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వం దానిని పట్టించుకోవడం లేదు. కేంద్ర హెూం మంత్రి తెలంగాణారాష్ట్రాన్ని రూపొందించడంలో తమకున్న నిబద్ధతను ప్రదర్శించడంలో భాగంగా దానికి జనవరి 28 చివరి గడువుగా ప్రకటించారు. తెలంగాణా

ఉద్యమాన్ని అణగత్రొక్కే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నక్సలిట్ల బృందాలనుగానీ, చురుగ్గా పనిచేస్తున్న జేహాదీ సముదాయాలపై కూడా అంత కఠినంగా వ్యవహరించలేదు. **మేము తెలంగాణా ప్రజల మనోభావాన్ని అర్ధం చేసుకోన్నాము, కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే మేము తెలంగాణా ఆవిర్భావానికి కావలసిన బాటను ఖరారు చేస్తాము.**

## ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు

దేశ ప్రజలు యు.పి.ఎ. ప్రభుత్వంలో ఉనికిలోకి వచ్చిన లంచగొండితనం, దుర్నిర్వహణలతో విసిగి వేసారిపోయారు. ఈ పరిస్థితుల్లో అటల్ జి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. పాలన ఒక స్వర్నయుగంలా మనసులో మిగిలిపోయింది. మన రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఆ అభివృద్ధి, మంచి పాలనా సంప్రదాయాలకు కట్టుబడి ఉన్నాయి.

## ఛత్తీస్ గర్

ఆదాయ వ్యయాలను ప్రభావవంతంగా నిర్వహించడం వలన రాష్ట్ర గరిష్ఠ ఉత్పత్తులు (జి.ఎస్.పి) నిరంతరం పెరుగుతున్నది. అభివృద్ధి క్రమంలో ఛత్తీస్ గర్ మొదటి నాలుగు రాష్ట్రాలలో ఉన్నది. 2009-10 సంవత్సరంలో ఛత్తీస్ గర్ 11.49 శాతం అభివృద్ధిని సాధించింది, అది ఆ సంవత్సరం దేశంలోనే అతి వేగవంతమైనది. వ్యవసాయం, దానికి సంబందిత రంగాల్లో ఛత్తీస్ గర్ సాధించిన అభివృద్ధి దానిని మొదటి ఐదు ఎక్కువ అభివృద్ధి సాధించిన రాష్ట్రాలలో ఒకటిగా నిలబెట్టింది. మన ప్రభుత్వ హయాములో వ్యక్తిగత విద్యుత్ వినియోగం సంవత్సరానికి 350 యూనిట్ల నుండి 1547 యూనిట్లకు చేరింది.

ఛత్తీస్ గర్ ఆహార భద్రత చట్టం చేసిన మొదటి రాష్ట్రం. దీని క్రింద రాష్ట్రంలోని జనాభాలో 90 శాతం మందికి ఆహార, ప్రోటీన్ భద్రత లభిస్తున్నది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్.) నిర్వహణలో ఛత్తీస్ గర్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది.

## కర్నాటక

మిత్రులారా, దక్షణ భారతంలో మొదటిసారి బీజేపి ప్రభుత్వం కర్నాటకలో ఏర్పరిచాము. గత నాలుగేన్లలో బీజేపి ప్రభుత్వం కర్నాటకలో కొన్ని గొప్పపనులను తలపెట్టింది. ఐ.టి., మౌళిక వనరుల రంగాలతో కలిపి వ్యవసాయ రంగంలో కూడా దేశంలో అతిఎక్కువ అభివృద్ధిని సాధించింది. రైతులకు వడ్డీలేకుండా ఋణాల పంపిణీ పథకం చేపట్టిన మొదటి రాష్ట్రంగా నిలిచింది, అదే విధంగా వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జేట్టును

కూడా 2011-12లో ప్రవేశపెట్టింది. వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతికిగాను కర్నాటకకు వ్యవసాయ రంగంలో నాయకత్వం వహించినందుకు, జాతీయ నాయకత్వం పథకం 2011లో లభించింది.

కర్నాటక రాష్ట్రంలో జీవనోపాది కోసం నైపుణ్యతను పెంపొందించేందుకు గాను స్కిల్ కమిషన్ ను పెట్టిన మొదటి రాష్ట్రం. వచ్చే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి మరలా పెద్దమెజారిటీతో అధికారంలోకి వస్తుందని నాకు గట్టినమ్మకం ఉన్నది.

## బీహారు

ఎన్.డి.ఎ. ప్రభుత్వం బీహారులో అధికారంలోకి వచ్చిన తరువాత ఎంత మార్పును తీసుకోచ్చిందో మొత్తం దేశానికి కనబడుతున్నది. బీహారు ప్రభుత్వం కొన్ని గొప్పపనులను తలపెట్టింది. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో అతిఎక్కువ శాతం, 11.95 శాతం అభివృద్ధిని సాధించిన రాష్ట్రం బీహారు. వ్యవసాయానికి సంబంధించిన 18 విభాగాలను కలిపి వ్యవసాయ కేబినేట్ ను స్థాపించిన మొదటి రాష్ట్రం కూడా బీహారే. ఇటువంటి ప్రతిభా వంతమైన వ్యవసాయ విధానాల వలన నలందా జిల్లాలోని ఒక రైతు రికార్డు స్థాయిలో హెక్టారుకు 22 టన్నుల వరిని పండించారు. ఈ రికార్డు ఇదివరకు చైనా వద్ద ఉండేది.

## పంజాబు

పంజాబులోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం సాధించిన అతిపెద్ద అంశం, ఇంతకి ముందు అధికారంలో ఉండిన కాంగ్రెస్ ప్రభుత్వం చలరేపిన మతకలహాలను తగ్గించి సామరస్యాన్ని నెలకొల్పడం. సాంఘిక వాతావరణాన్ని మెరుగుపరుస్తూ పంజాబు ప్రభుత్వం అభివృద్ధి క్రమంలో క్రొత్త స్థాయిలను సృష్టించింది. ఈ ప్రభుత్వం పరిశ్రమల రంగం, మౌళిక వనరుల అభివృద్ధికొరకు క్రొత్త ప్రాజేక్టులను తలపట్టింది, వ్యవసాయ రంగంలో తమ రికార్డును కూడా కొనసాగిస్తున్నది. దానివలన మనము పంజాబు చరిత్రలో మొట్టమొదటిసారి వరసగా రెండవసారి అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించాము.

## మధ్య ప్రదేశ్

ఎం.పి. అభివృద్ధి విషయంలో క్రొత్త కధనాన్ని లిఖించింది. వ్యక్తిగత ఆదాయం మూడింతలు పెరిగింది, వ్యవసాయ అభివృద్ధి రికార్డు స్థాయిలో 19 శాతం పెరిగింది. గుజరాత్ తరువాత 24 గంటలు విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రాలలో దీనికి రెండవస్థానం దక్కింది. ఎం.పి. ప్రభుత్వం యొక్క లాడ్లీ లక్ష్మి యోజన (బాలికల కోసం ప్రణాళిక) లాంటి కొన్ని పతకాలు దేశవ్యాప్త ఆదరణను పొందాయి. ఎం.పి. ప్రభుత్వం ప్రజాసేవా గారంటీ చట్టం ద్వారా ప్రభుత్వ సేవలను సమయ నిబంధనల ప్రకారం అందచేస్తున్నది. దీని క్రిందికి 100 పైగా సేవలను

తీసుకొచ్చింది. దీనిని ప్రపంచ బ్యాంకు పొగిడింది, ఐక్య రాజ్య సమితి ఎం.పి. రాష్ట్ర ప్రభుత్వానికి దాని మంచి పాలనకుగాను పథకాన్ని కూడా సమర్పించింది. ఈ ప్రభుత్వం ముఖ్య మంత్రి తీర్ధ దర్శన్ పథకం లాంటి అద్వితీయమైన సాంస్కృతిక పథకాన్ని ప్రవేశపెట్టింది.

## గోవా

గోవా లోని బీజేపి ప్రభుత్వం ఇతర అభివృద్ధి పనులతో పాటు, పెద్ద మౌళిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించింది. గోవా డీసల్, పెట్రోలు ధరలను తగ్గించిన మొదటి రాష్ట్రం. ఈ రాష్ట్రం స్త్రీ స్వాధికారాన్ని బలపరచడం కొరకు చురుగ్గా పనిచేస్తూ, దానిలో భాగంగా లాడ్లీ లక్ష్మి యోజన, గృహ ఆధార యోజన (మహిళలకు ఇంటిలోనే జీవనోపాది కల్పించే) పథకాలను చేపట్టింది. ఎలెక్ట్రానిక్ రేషన్ కార్డులను రాష్ట్రంలోని సరాసరి అందరు ప్రజలకు అందజేసింది. నవ కామధేను యోజన పథకం క్రింద ఆవుల కొనుగోలుపై 90 శాతం వరకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్నది. మనోహర్ పర్రికార్ నాయకత్వంలోని బీజేపి ప్రభుత్వం, మచ్చలేని, పారదర్శకమైన పాలనను ఇవ్వడంకోసం అసెంబ్లీలో లోకాయుక్త బిల్లును ఆమోదించింది.

## గుజరాత్

గుజరాత్ ప్రభుత్వం అభివృద్ధి క్రమంలో సృష్టించిన రికార్డులు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు గడించాయి. గుజరాత్ ప్రభావవంతమైన, పారదర్శకమైన పాలనకు ప్రతీకగా నిలిచింది. స్వచ్ఛమైన నీరు, 24 గంటల విద్యుత్ సరఫరాను అందచేసే మొదటిరాష్ట్రం ఇది. గత పదకొండేన్లుగా ఇక్కడి వ్యవసాయ రంగం 10 శాతానికి పైగా అభివృద్ధిని సాధిస్తున్నది. రైతులందరూ మట్టి ప్రమాణాలను పేర్కొన్న కార్డులను కలిగిఉన్నారు, చిరంజీవి యోజన పథకం క్రింద అందరు గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయం కల్పించారు.

ప్రభావవంతమైన గుజరాత్ పాలనను ఐక్య ఐరోపాలోనూ, బ్రిటన్ లోనూ, యూ.ఎస్. కాంగ్రెస్ నివేదికల్లోనూ ప్రశంశలు అందుకొన్నది. గుజరాత్ బీజేపి గౌరవానికి ఒక చిహ్నం.

అలా మా రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ మంచి పాలనలో క్రొత్త రికార్డులను సృష్టించాయి.

## శ్రీ రాం సేతు

ఇటీవల కేంద్రం సుప్రీం కోర్టుకు తాము రాం సేతు విషయానికి సంబంధించిన సేతు సముద్రం ప్రాజెక్టు నిర్మాణానికి ఆధారాలుగా ఉపయోగపడే నిజాలకోసం నియమించిన ఆర్.కె. పచౌరి కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిపింది.

ఆర్.కె. పచౌరి కమిటీ నివేదిక సేతు సముద్రం ప్రాజెక్టు ఆర్థికంగాను, జీవావరణ శాస్త్రాన్ని బట్టీ ఆచరనీయంకాదని అంటూ, అది శ్రీ రాం సేతు కోసం మరో దారిని కూడా సూచించింది. ఈ కమిటీయే కాకుండా, ఎందరో నిపుణులు దానిపై తమ సందేహాలను వ్యక్తం చేసారు, రాం సేతును ద్వంసం చేయడం ద్వారా సముద్రంలో భారత దేశానికి అందుబాటులో ఉన్న కొన్ని ప్రకృతి వనరులు కోల్పోతామని వారు చెప్పారు. దానివలన సునామీ లాంటి అపాయాలు కూడా పెరుగుతాయి. కానీ ప్రభుత్వం ఈ సలహాలను అన్నింటినీ విస్మరించి, రాం సేతును పడగోట్టేందుకు కంకణం కట్టుకొన్నది.

అంతేగాకుండా, రాం సేతు భారతీయ సంస్కృతిలో, ధర్మములో భాగమే కాకుండా, భారత ఉనికిలోనే భాగమైనది. పురాతన గ్రంధాల్లో భారత దేశం యెక్క విస్తీర్ణాన్ని ఆసేతు�హిమాచల్ అని వర్ణించారు, అంటే సేతు (రాం సేతు) నుండి హిమాచల్ వరకు అని అర్థం. ఇపుడు సేతు లేకుండా పోతే భారత దేశ ఉనికిని నిర్వచించే ఒక చిహ్నం ను మనము కోల్పోయినట్టే.

యు.పి.ఎ. ప్రభుత్వం భారత సాంప్రదాయానికి సంబంధించిన ఎన్నో చిహ్నాలను విస్చిన్నం చేయడానికి పూనుకోన్నది. దురదృష్టకరమైన, హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే, ఐదేండ్ల ముందు కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఇచ్చిన ఒక విన్నపములో రాముడు చారిత్రాత్మక వ్యక్తి కాదని వాదించింది, కానీ దానికి వచ్చిన ప్రజావ్యతిరేకత వలన వెనక్కి తీసుకొన్నది. రామ జన్మభూమి విషయంలో కూడా ఇటువంటి అవసరంలేని ప్రశ్నలను అడిగారు. **రాముడు పుట్టిన దేశములో ఆలోచన ఇలా ఉంటే, రావణుడి దేశంలో ఉన్న ఆలోచనను చూడండి, శ్రీ లంక, దాని ప్రభుత్వము అధికారికముగా శ్రీ రాముడిని చారిత్రాత్మకమైన వాడని పరిగణిస్తూ, ఆయనకు సంబంధించిన ప్రాంతాలను కాపాడుతున్నది.**

శ్రీ రాముడిపై, రాం సేతుపై దాడుల లాంటి ప్రయత్నాలు భారత దేశం బానిసత్వంలో ఉన్నప్పుడుగానీ, విదేశీ పాలనలో ఉన్నప్పుడుగానీ జరగలేదు. **దేనినయితే ఇంగ్లీషు వాళ్ళు, ఔరంగజేబులు కనీసం ఆలోచించడానికి కూడా సాహసించలేదో, దానిని యు.పి.ఎ. ప్రభుత్వం చేయడానికి ప్రయత్నిస్తున్నది.**

ఇప్పటికి రూ. 800 కోట్ల ఖర్చు పెట్టాముగనుక సేతు సముద్రం ప్రాజెక్టు ముందుకు సాగాలని ప్రభుత్వం వాదిస్తున్నది. ఈ ప్రభుత్వం, వ్యాపార పరమైన ప్రభుత్వంగా మారినట్టున్నది. ప్రభుత్వం తమ నిజాయితీని, గౌరవాన్నీ డబ్బుకు తాకట్టు పెట్టినట్టున్నది, ఇప్పుడు డబ్బుకోసం దేవుడు రామున్నే వదులుకొనేందుకు సిద్ధపడుతున్నది. **నాగరికతకి గోరవంతెచ్చే ఆనవాళ్ళను డబ్బుకు తాకట్టు పెట్టలేము.**

**మనము అధికారంలోకి వస్తే పచౌరి కమిటీ సూచనలను ఆమోదిస్తామని బీజేపి స్పష్టం చేయదలిచింది. సేతు సముద్రం ప్రాజెక్టు కోసం మరో మార్గాన్ని ఎంచుకొంటామా, లేక ప్రాజెక్టునే ఆపెస్తామా అనేది అటుంచితే శ్రీ రాం సేతును పడగొట్టడానికి ఎట్టిపరిస్తితుల్లోనూ అంగీకరించేది లేదు. ఎందుకంటే ఇది కోట్లమంది**

**హిందువులకి సంబంధించిన విషయం. శ్రీ రాం సేతును ఒక జాతీయ జ్ఞాపికగా ప్రకటించి, దానిని ఐక్య రాజ్య సమితి (యు.ఎన్.ఒ.) చే ప్రపంచ పూర్వ సంస్కృతిగా ప్రకటించే ప్రయత్నం చేస్తాము.**

## హిందుత్వము

హిందుత్వము అనే విషయంపై బీజేపి వ్యతిరేకులు బీజేపి ని కించపరిచేందుకు లక్ష్యంగా పెట్టుకొంటారు.

హిందూత్వము అంతే ఏమిటి అనేందుకు నేనొక చిన్న ఉదాహరణ ఇవ్వాలనుకొంటున్నాను. ఆగస్టు 2009లో ప్రఖ్యాత రచయిత లిసా మిల్లర్ వి ఆర్ అల్ హిందూస్ (మనమందరం హిందువులం) అనే వ్యాసాన్ని ప్రసిద్ధ అంతర్జాతీయ వారపత్రిక న్యూస్ వీక్ లో వ్రాసింది. దానిని చరువుతుంటే యు.ఎస్. లో ప్రజలు హిందూ మతానికి మతమార్పిడి చేస్తున్నారా అనిపిస్తుంది. కానీ ఆ వ్యాసంలో యు.ఎస్. లో కోట్లాది మంది ప్రజలు శాఖాహారానికీ, యోగా, ధ్యానము, ఆకులు అలములతో చేసిన ఔషదాల వైపు ఆకర్షితులవుతున్నారని వ్రాసిఉన్నది, అంతేగాక దేవుడ్ని చూడాలనుకోవడం, ఒక భావం లేక అభిప్రాయం కంటే ఎక్కువ ఆలోచించాలనే తాపత్రయం, ఒకటికంటే ఎక్కువరకాలలో దేవుడ్ని కొలవడం, పునర్జన్మ అనే వాటిపై ఆసక్తి పెరుగుతున్నట్టు దానిలో వ్రాసింది. ఆవిధంగా, వారికి తెలియకుండానే యు.ఎస్. ప్రజలు జీవనంలో హిందూ విలువలపై మొగ్గు చూపుతున్నారు. ఆ వ్యాసాన్నిబట్టి చూస్తె హిందుత్వం ఒక వర్గం కాదు; అది ఒక జీవన విధానం, అది ఒక వ్యక్తి యొక్క వివిధ పధాలను అది ప్రభావితం చేస్తుంది. సుప్రీం కోర్టు కూడా 1995 నాటి తమ తీర్పులో, హిందూత్వము ఒక మతంకాదు, దానిలో భాగమూ కాదు, కానీ అది ఒక జీవన విధానము, అన్నది. మిత్రులారా, ఇది ఒక జీవన విధానం, అది మన దేశంలోనే కాకుండా, ప్రపంచం మొత్తం మీద శాంతి, అహింస సందేశాన్ని చాటింది. అది బుద్ధుడ్ని, గాంధీని ప్రపంచానికి ఇచ్చింది. మతంతో, ఆ మనిష ఎవరు అన్నదానితో సంబంధం లేకుండా, దైవత్వాన్ని జీవ, నిర్జీవ వస్తువుల్లో సమానముగా చూస్తుంది. పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ గారు ప్రవేశపెట్టిన సమూలమైన మానవత్వం (ఇంటెగ్రల్ హ్యూమనిజం) అనేది మన రాజకీయ సిద్ధాంతం, అది నిత్యమైన విలువలకు, భారత సాంప్రదాయానికీ సమకాలీన అర్ధాలను కూడా వివరిస్తుంది.

## హిందూత్వము, మైనారిటీలు

హిందూత్వము ఒక జీవన విధానము, దానివలన ప్రపంచ మతాలన్నీ ఉనికిలో ఉన్నాయి. మిత్రులారా, ప్రపంచంలో భారత దేశంలోనే అన్నీమతాల వారూ, వర్గాలవారూ కనబడతారు. నాకు తెలిసినంతవరకు ఇస్లాములో 72 ఫిర్కాలు ఉన్నాయి. ప్రపంచం మొత్తంలో ఒక్క భారత దేశంలోనే ఆ 72 ఫిర్కాలను అనుసరించేవారు ఉన్నారు. క్రిస్టియన్లలో రోమన్ కాతోలిక్కులు, ప్రోటేస్టంట్లు, సెవెంత్ డే అడ్వెంటిస్టులు,

ఈవెంగలిస్టులె కాకుండా, ఈస్టర్న్ ఆర్థోడాక్సు, సిరియన్ చర్చి వర్గాల వారిని భారత దేశంలో చూడవచ్చు. ప్రపంచంలో ఎక్కడైనా జ్యూస్ మతస్తులను ఇబ్బందిపడకుండా ఉన్నారు అంటే అది భారత దేశంలోనే. పార్సీలను ఒక్క భారత దేశంలోనే చూడగలుగుతాము. అందువలన, ఈ సంయుక్త సాంప్రదాయానికి భారత దేశంలో మూలం హిందుత్వం నుండి వచ్చిందే. మేము మా సిద్ధాంతానికి ఉత్తేజాన్ని దానినుండే తీసుకొంటాము.

భారతీయ జనతా పార్టీ దీనినుండి తీసుకొన్న ఉత్తేజంతో ఎవరినీ మతప్రాతిపదికపైన, లేక కుల ప్రాతిపదికపైన ఆధారపడి బెధభావంతో చూడదు. ఈ పార్టీ కార్యకర్తగా ఈ విషయాన్ని ఎల్లప్పుడూ నా మనసులో పెట్టుకొని ఉన్నాను. **ఉత్తర ప్రదేశ్ కి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు సమాజంలోని వివిధ వర్గాల వారికి విడిగా సమావేశాలను (పంచాయత్ లను) ముఖ్య మంత్రి భవనంలో నిర్వహించేవారము, వాటిలో అరబీ, పెర్షియన్ మద్రాస్సాలతో కూడా సమావేశాలు జరిగాయి.**

ఇటువంటి జీవనవిధానం కాబట్టే ప్రపంచ చరిత్రలో భారత దేశం ఒక్కటే ఏ ఇతర దేశంపైనా దాడి తలపెట్టలేదు, అంతేగాదు, వారిని మనలో కలుపుకోవడానికి ప్రయత్నించాము. ప్రపంచంలోనే భారత దేశం ఒక్కటే ఇతర దేశాలలోకి చొరబడేందుకు ప్రయత్నించలేదు. ఈ జీవనవిధానం వల్లనే మనము ప్రపంచాన్ని జయించడానికి ప్రయత్నించలేదు, కానీ ప్రజల మనస్సులను జయించడం కోసం పరితపించాము. హిందుత్వంపై బీజేపి ఆలోచన చాలా స్పష్టంగా ఉన్నది, దానిని గౌరవనీయులు అటల్ బిహారి వజ్పాయీ గారు 1950లో ఒక యువక నాయకుడుగా ఒక హిందీ పద్యం ద్వారా తెలియచెప్పారు.

## దేశ భవిష్యత్తుకు బీజేపి మాత్రమే ఎందుకు అవసరం

మిత్రులారా, భారత దేశం యువత దేశం, దానిలో ప్రతి యువకుడూ 21వ శతాబ్దంలో తమ దేశాన్ని గొప్ప దేశంగా చూడాలని ఆశిస్తున్నారు, కానీ దానిని సాధించడానికి మనకు సామర్ధ్యం, ముందుచూపు ఉన్నాయా అన్నదే ప్రశ్న. మిత్రులారా, ఇప్పుడు దేశం మొత్తం బీజేపి వైపు ఆశాగా చూస్తున్నది. కాంగ్రెస్ ను స్వాతంత్ర్యానికి ముందు స్థాపించారు, దానిని 19వ శతాబ్దంలో బ్రిటీష్ వారు స్థాపించారు, కాంగ్రెస్ దాని శిఖరాగ్రాన్ని 20వ శతాబ్దంలో చూసింది. బీజేపి ని స్వాతంత్ర్యం తరువాత 20వ శతాబ్దంలో నెలకొల్పాము, భారత దేశం 21వ శతాబ్దంలో అడుగుపెట్టినప్పుడు దాని నాయకత్వం బీజేపి చేతులో ఉండేది, అటల్ గారి నాయకత్వంలో. **మిత్రులారా, అలా 20వ శతాబ్దం కాంగ్రెస్ పార్టీది అయితే, 21వ శతాబ్దం బీజేపి సొంతం కానున్నది.**

స్వాతంత్ర్యం తరువాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మనందరికీ తెలుసు, అయితే అది స్వాతంత్ర్యానికి ముందు ఉన్న వ్యవస్థని అదే విధంగా కొనసాగించింది. భారత దేశం బానిస మనోభావంనుండి

ఎప్పటికీ బయటపడలేక పోయింది. రాజకీయ, ఆర్థిక తత్వంలో కొన్ని సందర్భాల్లో రష్యాను, ఇతర సందర్భాల్లో యు.ఎస్. ను అనుకరించాము. మన సాంప్రదాయిక మేధస్సును, శాస్త్రాన్ని విస్మరిస్తూనే ఉన్నాము, ముఖ్యంగా ఈ బానిస మనోభావాన్ని దేన్నైతే బ్రిటీష్ వాళ్ళు మనపై రుద్దారో, దాని వలన. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చెబుతున్నది ఏమిటంటే భారత దేశానికి మేధస్సు పెట్టుబడి కలిగిన దేశంగా ఎదిగే సామర్థ్యం ఉన్నది, అని.

నేను ఈ విషయాలను ఒక రాజకీయ విబేధంతో చెప్పడం లేదు, ఇవన్నీ నిజాలఆధారంగా చెబుతున్నవే. మీ అందరి చేతుల్లో మొబైలు ఫోనులు ఉన్నాయి, మనము సమాచార విప్లవకాలంలో నివసిస్తున్నాము. వీటన్నింటినీ భారత దేశం పాశ్చాత్యదేశాల నుండి నేర్చుకోన్నవి. మనము నేర్చుకొన్న తరువాత ఈ నైపుణ్యాన్ని సంపాదించాము అనేది నిజం, కానీ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల్లో మనము ప్రపంచానికి ఇచ్చింది ఏమిటి. ఒక క్రొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రపంచానికి ఇచ్చే శక్తి మనకు ఉన్నదా? మనకి అది సాధించగలిగిన శక్తి పూర్తిగా ఉన్నదని నా అభిప్రాయం. కానీ స్వాతంత్ర్యం తరువాత, అధికారంలో చాలాకాలం కొనసాగిన తరువాత కాంగ్రెస్ పార్టీ మౌళిక శాస్త్ర పరిశోధనపై దృష్టి సారించలేదు. కానీ యదార్థం ఏమిటంటే మౌళిక శాస్త్ర పరిశోధనపై ఎవరైతే దృష్టిని కేంద్రీకరిస్తారో వారే ప్రపంచానికి నాయకత్వం వహిస్తారు. ఇప్పుడు ప్రపంచంలోనే అతి శక్తివంతమైన దేశం యు.ఎస్. అది మహా శక్తివంతమైన దేశం అయ్యింది ఆటం బాంబును కనిపెట్టిన తరువాతే.

ఇలాంటి పని చేయడానికి భారత దేశానికి సామర్థ్యం ఉన్నది. మిత్రులారా, నేను విద్యార్థిగా భౌతికశాస్త్రం చదివాను, అందువలన మౌళిక భౌతికశాస్త్రంలో జరుగుతున్నా ప్రయోగాలపైకి మీ దృష్టిని సారించమని కోరుతున్నాను. మొబైలు నుండి ఇంటర్నెట్ దాకా, టీవీలు అన్నీ డిజిటల్ సంకేతాల ద్వారా పనిచేస్తాయని మనందరికీ తెలుసు. డిజిటల్ సంకేతాలను సృష్టించవచ్చని నూరేండ్ల ముందు క్వాంటం మేకానిక్స్ ను కనుగొన్నప్పడే తెలుసు. క్వాంటం మేకానిక్స్ ను కనిపెట్టడానికి మూలమైన వార్నర్ హేసేన్బెర్గ్ కనిపెట్టిన అనిశ్చిత సిద్ధాంతం, అదే జరగకపోతే ఈ రోజు క్వాంటం మేకానిక్స్ అనేది ఉనికిలో ఉండేది కాదు, అందువలన డిజిటల్ సంకేతాలు, సమాచార వ్యవస్థ ఈ స్థాయికి చేరిఉండేది కాదు.

హేసేన్బెర్గ్ అనిశ్చిత సిద్ధాంతాన్ని మన దేశంలోని వేదాల తత్వశాస్త్రం నుండి తెలుసుకొన్నారు. హేసేన్బెర్గ్ మన దేశానికి 1929లో వచ్చి, రబీంద్రనాధ్ టాగోర్ ని కలిసారు. ఆ సమావేశంలో ఆయన టాగోర్ గారితో వైదిక తత్వ శాస్త్రం, భౌతికశాస్త్రం లోని వివిధ అంశాలను చర్చించారు. హేసేన్బెర్గ్ గారి సహాయకుడు, ఆస్ట్రియా దేశ శాస్త్రవేత్త ఫ్రిట్జోఫ్ కాప్రా ఆయన పుస్తకం అన్కామన్ విస్డం లో పేజీలు 42-43 లలో ఇలా వ్రాసారు, 1929లో హేసేన్బెర్గ్ భారత దేశంలో కొంతకాలం పేరొందిన భారత కవి రబీంద్రనాధ్ టాగోర్ గారి అతిథిగా గడుపుతూ

ఆయనతో శాస్త్రవిజ్ఞానం, భారత తత్వశాస్త్రం లపై సుదీర్ఘ చర్చలు జరిపారు. భారత శాస్త్ర విజ్ఞానం ఆయనకి పరిచయం కావడం హేసేన్బెర్గ్ కి ఉన్న దృక్పదాన్ని పెంచిందని ఆయన నాతో చెప్పారు. ఆయన రిలేటివిటీని గుర్తించడం, అన్యోన్య సంబందాలు, మరియు స్తితిలో నిరంతర మార్పులు మౌళిక భౌతిక శాస్త్ర సత్యంగా ఆయన తెలుసుకొన్నారు, అది ఆయనకీ, అతని భౌతికశాస్త్ర సహచరులకు తెలుసుకోవడానికి చాలా కష్టం అనిపించినప్పటికీ, అది భారత ఆధ్యాత్మిక సాంప్రదాయాలకు మూలం. టాగోర్ తో సంభాషణల తరువాత ఆయనిలా అన్నారు, కొన్ని అంశాలు ఇప్పటివరకు పిచ్చివిగా అనిపించినవి ఉన్నట్టుండి వీటిలో ఏదో కొంత నిజం ఉన్నట్టనిపించింది. అది నాకు చాలా సహాయపడింది.

గత సంవత్సరం జూలైలో ఐరోపా లోని సెర్న్ (సి.ఇ.ఆర్.ఎన్.) లాబరేటరీలో గాడ్ పార్టికల్ ని కనుగొన్నారు, దాని శాస్త్రపరమయిన పేరు హిగ్గ్స్ బోసాన్. దానిని 21వ శతాబ్దంలో కనిపెట్టిన అతిపెద్ద అంశంగా వర్ణించారు. దానిని కనిపెట్టడము అనేది మానవజీవనంలో 21వ శతాబ్దంలో గొప్ప మార్పులకు దారి తీస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఆ పార్టికల్ ను కనిపెట్టడానికి మూలం 70-80 ఏండ్ల క్రితం సత్యేంద్ర నాథ్ బోస్ అనే భారత శాస్త్రవేత్త కనిపెట్టిన ఇటువంటి సిద్ధాంతం అని తెలింది. ఆ పార్టికల్ పేరులోని బోసన్ అనేదానిని సత్యేంద్ర నాథ్ బోస్ నుండి తీసుకొన్నారు. ఎస్.ఎన్. బోసు ఎప్పడూ ధ్యానంలో ఉండేవారని, కానీ శాస్త్ర విజ్ఞాన సమస్యలను ఎంతో వేగంగా పరిష్కరించేవారని తెలిసింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త నెయిల్ బాహర్ బోసుగారి ఆ సామర్థ్యాన్ని గుర్తించారు.

దానినిబట్టి చూస్తే, మన దగ్గర ఇప్పటి డిజిటల్ విప్లవానికి మూలసూత్రం మనదగ్గర ఉండేది, మనదగ్గర భవిష్యత్తులో వచ్చే విప్లవాత్మకమైన సాంకేతిక పరిజ్ఞానానికి అవసరమయ్యే మౌళిక సిద్ధాంతాలు కూడా ఉన్నాయి. మన లోపాలు విధానాలలో ఉన్నాయి, మనము ఎప్పడూ మూల శాస్త్రవిజ్ఞాన పరిశోధనపై దృష్టి సారించలేదు, దానిని గురించి ఆలోచించడానికి కూడా మనము సాహశించము, ఎందుకంటే బానిసత్వ మనోభావాల వలన. కానీ మూల పరిశోధనలకు మూలం మన వారసత్వ మేదాసంపత్తిలో ఉన్నది.

దేశాన్ని పాలించే అవకాశం వస్తే మేము మూల శాస్త్రవిజ్ఞానంలోనూ, భారత శాస్త్రవిజ్ఞానంలోను పరిశోధనలను ప్రోత్సహిస్తాము. ముఖ్యంగా మన సాంప్రదాయవివేకంలో శాస్త్రవిజ్ఞాన ఛాయలను పరిశీలిస్తాము. మూల శాస్త్రవిజ్ఞానం, మూల సాంకేతికవిజ్ఞానం మనదయినప్పడు, 21వ శతాబ్దంలో మన దేశం ప్రపంచానికి నాయకత్వాన్ని ఇవ్వగలిగిన సామర్థ్యం ఉన్నదా అనే ప్రశ్న ముందుకు వస్తుంది.

మూల శాస్త్రాలలో పరిశోధనల మూలంగా మనము స్వదేశీ సాంకేతిక విజ్ఞానానికి రూపునివ్వవచ్చు. ఆ సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి మన రక్షణరంగానికి కావలసిన ఆయుధాల తయారీలో స్వశక్తిపై

ఆధారపడి ముందుకు సాగవచ్చు. అందువలన మనము అసించవలసిన మరో విషయం రక్షణ యంత్రాలలో స్వశక్తిపై ఆధారపడడం. రక్షణ రంగాన్ని బలపరచడమే కాకుండా, అది కోట్లాది డాల్లర్లను మిగిలిస్తుంది.

నేను చెప్పదలిచేది ఏమిటంటే ప్రపంచం గుర్తించిన భారత విజ్ఞానం, అది ఆయుర్వేదంలో, యోగా, పర్యావరణ పరిరక్షణ రంగలలో మనము సాధించిన ఫలితాలను, వారసత్వంగా వచ్చిన విజ్ఞానాన్ని దేనినయితే మనము బానిసత్వకాలంలో మరిచామో దానిని ఆధారంగాచేసుకొని గణితం, శాస్త్రవిజ్ఞాన రంగాలకు ఆ ఫలితాలను విస్తరించాలి.

కాంగ్రెస్ ఆ బానిసత్వ కాలంలో రూపొందింది కాబట్టి ఆ మనోభావాలను విడనాడలేకున్నది. అందువలన, కాంగ్రెస్ కి భారత దేశం యొక్క సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించడానికి కావలసిన ఆత్మస్థైర్యం ఎప్పుడూ లేదు. మేము అధికారంలోకి వస్తే బీజేపికి భారత దేశాన్ని ప్రపంచంలో మేధాసంపత్తికి రాజధానిగా చేసేందుకు కావలసిన ముందుచూపు ఉన్నదని, అంతేగాక భారత దేశాన్ని జగద్గురు గా చేసే శక్తి ఉన్నదని, నేను చాటుతున్నాను.

## ప్రత్యామ్నాయ ఆర్థికవ్యవస్థ

గత శతాబ్దం చివరి దశాబ్దంలో కమ్యూనిజం కుపకూలడం మనము చూసాము, 21వ శతాబ్దం మొదటి దశాబ్దంలో కాపిటలిజం ఊగిసలాడుతున్నది. ఇప్పుడు ప్రపంచానికి ఒక ప్రత్యామ్నాయ ఆర్థికవ్యవస్థ ఈ శాతాబ్దంలోనే అవసరం. భారత దేశం మాత్రమే ఆ ప్రత్యామ్నాయానికి ఆధారాన్ని కలిగిఉన్నది. దీనిని మనము అర్థం చేసుకోవాలి. ప్రపంచంలో అతిపెద్ద చరిత్రగలిగిన వ్యక్తులు భగవాన్ బుద్ధుడు, మహాత్మాగాంధీ గారులు చేసిన బోధలలో ఆ అంశాలు దాగిఉన్నాయి. బుద్ధుడు సమ్యక్ విచార్, సమ్యక్ కర్మ అనిబోధించారు, అవి బుద్ధుడి యొక్క రాజకీయ, ఆర్థిక తత్వం మధ్యపంథాను ఎంచుకోన్నట్టు తెలియజేస్తున్నాయి. అంటే, ఏ విషయములోనయినా విపరీత ధోరణులు – అది కాపిటలిజం లాగానో, లేక కమ్యూనిజం లాగానో – ఉండరాదని అర్థం.

భవిష్యత్తులో భారతవ్యవస్థ ఎలా ఉంటుందో వివరిస్తూ మహాత్మా గాంధి 1909లో హింద్ స్వరాజ్ అనే పుస్తకాన్ని వ్రాసారు, దానిలో అభివృద్ధిపైపు మొగ్గే పాశ్చాత్యదేశాల ద్రుక్పదంలో ఉన్న వైషమ్యాలను ఎత్తిచూపుతూ, ఆ దృక్పదం భారత దేశాన్నే కాకుండా ప్రపంచాన్నే చిక్కుల్లో ముంచేస్తుంది అని అన్నారు. దానిని ఇప్పుడు మనము చూస్తున్నాము.

**అందువలన తీవ్రమైన వినిమయతత్వంను విడనాడి, పొదుపు చేయడాన్ని ప్రోత్సహించి, ప్రకృతిలో సమతూల్యాన్ని కాపాడుతూ, సామాజిక అవసరాలను తీరుస్తూ, మన నీతిసూత్రాలకు విలువనిచ్చే ఒక**

**ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాన్ని రూపొందించాలి. అది ప్రపంచీకరణకు ఏ విధముగాను వ్యతిరేకం కాదు, కాని దానిలోని లోపాలను సరిదిద్ది, మొత్తం ప్రపంచానికే ఒక క్రొత్త దృక్పదాన్ని సమర్పిస్తుంది.**

ఇప్పుడు, 21వ శాతాబ్దంలో బీజేపి యొక్క ముందు చూపు:

- ప్రత్యామ్నాయ మార్గం ఖర్చులపై కాకుండా, పొదుపుపై ఆధారపడినదిగా ఉంటుంది
- మూలమైన శాస్త్ర విజ్ఞానములో పరిశోధనలు
- రక్షణ సిబ్బందికి అవసరమైన ఆయుధాల తయారీలో స్వశక్తిపై ఆధారపడడం
- భారత సాంప్రదాయాలను పరిసోధించడం (ముఖ్యంగా ప్రకృతిసిద్ధమైన వ్యవసాయం, ఆయుర్వేద లాంటివాటిలో)

## భారత దేశాన్ని ప్రపంచ మేధాశక్తి, వ్యవసాయ రంగాల రాజధానిగా చేయడం

అది పేదరికాన్ని, నిరుద్యోగాన్ని అంతంచేసి, ప్రపంచములోనే భారత దేశం ఒక శక్తివంతమైన దేశంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది, భగవాన్ రాం, కృష్ణుడు, బుద్ధ భగవానుడు, మహాత్మా గాంధిల నుండి మనకు సంతరించిన మానవ జీవనంలో అనుసరించే ఈ ఉన్నతమైన విలువల ఔన్నత్యాన్ని పెంపొందిస్తుంది.

## బూత్ కమిటీ

బీజేపికి పెద్ద వ్యవస్థ ఉన్నది. కానీ దానిని సమాజ పునాదుల్లోకి తీసుకెళ్లడం అనేది మనందరి బాధ్యత. మన వ్యవస్థను ఓటర్ల బూత్ స్తాయివరకు తీసుకెళ్లేందుకు కార్యక్రమాలను జరుపుతున్నాము. బూత్ స్థాయి కమిటీలను నిర్ధారించిన సమయంలో ఏర్పాటు చేసేట్టు చూడాలి.

## కార్యకర్తలు, వ్యవస్థ

భారతీయ జనతా పార్టీ అనేది కార్యకర్తలతో కూడిన సంస్థ. దేశ ప్రజలు ఇప్పుడు కూడా మన కార్యకర్తల నుండి అద్వితీయమైన, విశేషమైన ప్రవర్తనను కోరుతారు. ఉత్తెజంపొండిన కార్యకర్తలమైన మనము ఈ పార్టీకి, దేశానికి ఎంతోకొంత చేయాలని ఆశిస్తాము. కానీ రాజకీయాల్లో పరపతి, నిగ్రహానికి ముఖ్యమైన స్థానం ఉన్నది. **రాజకీయాల్లో ఒక సూక్ష్మమైన ఆలోచన దాక్కొని ఉన్నది, ఒక వ్యక్తి రాకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేది ఆయన చేసింది ఏమిటి అనేదానిపైగాక, ఆయన ఏమి చేసిఉండాల్సిందో అది ఎందుకు చేయలేదు అనేదాని మీద ఆధారపడి ఉంటుంది. దానిని మరోవిధంగా చెప్పాలంటే, ఆయన చేయగలిగిన అవకాశం, ప్రోత్సాహం ఉన్నప్పటికీ ఎందుకు చేయలేదు అనేదానిపై ఆధారపడి ఉంటుంది.**

భారత రాజకీయాల్లో పాటించిన, మహాత్మా గాంధి తాను చూపించిన ఆదర్శాలు ఉన్నాయి. లూఇస్ ఫిస్చేర్ అనే జీవితచరిత్ర రచయిత ఇలా అన్నారు, గాంధిగారి గొప్పతనం అందరూ చేయవలసినది, కాని

చేయనిదానిని తాను చేసి చూపడంలో ఉన్నది. దాని అర్థం ఏమిటంటే మన మనసులో ఏమిచేయాలి అనే ఆలోచనతోపాటు ఏమి చేయరాదనే ఆలోచన కూడా ఉండాలి. **ఈ దేశ ప్రజలు బీజేపి కార్యకర్తలు ఏమి చేయరాదు అనే విషయంలో చాలా సున్నితముగా ఆలోచిస్తారు.**

వ్యవస్థలో మొదటి అణువు కార్యకర్త. కార్యకర్తకు తనపై, పార్టీ వ్యవస్థపై, సమాజంపై, దేశముపైన స్పష్టమైన అవగాహన ఉండడం అవసరం. పార్టీకి ఒక ఆదర్శ సైనికుడుగా ఆ నాలుగు అంశాల్లో ప్రాధాన్యతలపై స్పష్టంగా ఉండాలి.

వ్యక్తిగత స్థాయిలో ఉండాల్సిన అన్నింటికంటే ముఖ్యమైన లక్షణం నిగ్రహం, అని నా అభిప్రాయం. సంస్థాగత స్థాయిలో, మనము ఎందరో కార్యకర్తలతో కలిసి పనిచేసేప్పుడు తప్పక ఉండవలసిన లక్షణం సమన్వయము లేక సహకారం. పార్టీవ్యవస్థలో సమన్వయాన్ని సాధించిన తరువాత కార్యకర్తలకు సమాజములో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ఉండాల్సిన లక్షణం సేవ, పోరాడే మనస్తత్వం. సామాజిక పోరాటమును దాటిన తరువాత మనము దేశాన్ని గురించి ఆలోచించే సమయంలో ఉండాల్సిన ప్రధాన లక్షణం దీక్ష. నిగ్రహంపై ఆధారపడిన మన వ్యక్తిగత వ్యవహారాన్ని, పార్టీలోని సమన్వయత్వం నుండి పుట్టిన సంయుక్త శక్తిని, సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా పోరాటంద్వారా సాధించిన శక్తిని, చివరిగా భారత మాత పాదాలవద్ద దీక్షతో సమర్పించుకోవాలి.

దానిని సంక్షిప్తంగా చెప్పాలంటే, పార్టీ యొక్క కార్యకర్తల్లో ఉండాల్సిన మంత్రం ఏమిటంటే:

**వ్యక్తిగత స్థాయిలో నిగ్రహం**

**పార్టీ స్థాయిలో సమన్వయము**

**సమాజ స్థాయిలో సేవ, పోరాటం**

**దేశ స్థాయిలో దీక్ష**

అంటే, నిగ్రహం, సమన్వయము, పోరాటం, దీక్షలు మన మంత్రాలుగా భావించాలి.

దేశంలో బీజేపికి ఎంతో ప్రత్యేకమైన, దీక్షాపరులైన కార్యకర్తలు ఉన్నారని నేను భావిస్తాను. మనము చేసే ప్రతి పనిలోనూ మన లక్ష్యం పార్టీ, వ్యవస్థ, దేశం యొక్క గౌరవాన్ని పెంపొందించేవిగా ఉండాలని మనసులో పెట్టుకోవాలి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక ఉదాహరణ చెప్పాలని అనుకొంటున్నాను, హనుమంతుడు సీతమ్మవారిని వెతుక్కొంటూ లంకకు చేరి, సీతమ్మవారు శోకంగా ఉండడం చూసి ఆమెను ఓదారుస్తూ,

రామచంద్రుడు క్రొద్ది రోజుల్లో వానరసైన్యంతో కలిసివచ్చి రాక్షసులను హతమార్చి, ఆమెను విడిపిస్తాడని చెప్పాడు. దానికి సీతమ్మవారు ఇలా అన్నారు, పుత్రా, వానరులు చిన్నవారుగా ఉంది, బలహీనముగాఉంటారు, రాక్షసులేమో స్థూల కాయులు, శక్తిమంతులు. అందువలన, నాకు సందేహము పెరుగుతున్నది. రామచరితమనాస్ లో తులసీదాసు ఇలా వ్రాసారు, అప్పుడు హనుమంతుడు తన శరీరాన్ని ఆశ్చర్యంకలిగించేంత భారీగా చేసి చూపించి, ఒక్క క్షణంలో మరలా మామూలు రూపానికి వచ్చి నమస్కరిస్తూ ఇలాఅన్నాడు:

అబాహిన్ మాతు మెయిన్ జావున్ లివాయి, ప్రభు ఆయసు నహి రాం దుహాయ్

దానికి అర్ధం, తల్లీ, వానర సైన్యాన్ని ప్రక్కనబెడితే, ఇప్పుడే నిన్ను నేను విడిపించగలను. కానీ అలా చేయడం వలన వానర సైన్యానికి, నేను కొలిచే శ్రీరాముడి మీద ఉండే గౌరవం పెరగదు. అందువలన ఈ పనిని ఆయనతో కలిసే చేస్తాను.

అదేవిధంగా, కార్యకర్తలుగా వ్యక్తిగత స్థాయిలో కొన్ని పనులు తలపెట్టడానికి మనకి సామర్ధ్యం ఉన్నప్పటికీ మనము వాటిని వ్యక్తిగతముగా చేయరాదు, వాటిని సమైక్య భావంతో కలిసికట్టుగానే చేయాలి. హనుమంతుడు చెప్పిన విధంగా మనము చేసే ఏ పనినయినా మన వ్యవస్థ యొక్క, మన దీక్షకు కేంద్రము అయిన దేశం యొక్క గౌరవాలను పెంచే విధముగా ఉండాలి.

## రానున్న ఎన్నికలు

మిత్రులారా, 2013 సంవత్సరం మనకి చాలా ముఖ్యమైనది. ఇంకొద్ది నెలల్లో కర్నాటకలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ సంవత్సరం నవంబరు నెలలో మధ్య ప్రదేశ్, ఛత్తీస్ గర్, రాజస్థాన్, ఢిల్లీ లలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ సంవత్సరం ఝార్ఖండులో కూడా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. ఈ రాష్ట్రాలన్నీ మనకు చాలా ముఖ్యమైనవి. లోక్ సభ ఎన్నికలు కూడా ఏ సమయంలో అయినా జరిగే అవకాశం ఉన్నది. లోక్ సభ ఎన్నికలకు ముందు జరిగే చివరి జాతీయ మండలి సమావేశం ఇదే కావచ్చు. స్పష్టంగా మనము కార్యకర్తలందరమూ రాబోవు లోక్ సభ ఎన్నికలకు సన్నద్ధం కావాలి. ఈ సమావేశం తరువాత మనము మన ప్రాంతాలకు రాబోవు అన్నీ ఎన్నికల్లోనూ, చివరిగా లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాలి అనే ఆశయంతో చేరుకోవాలి.

భారత్ మాతా కి జై !!

✦✦✦